# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 14 నవంబర్ 2023 పేజీలు: 10




## చెక్‌పోస్ట్‌ల వద్ద నిరంతరం నిఘా ఉండాలి

**– పోలీసు అబ్జర్వర్ విపుల్ కుమార్**



**భువనగిరి, నవంబర్ 13 (మనం న్యూస్):** చెక్ పోస్టుల వద్ద నిరంతర నిఘా ఉండాలని పోలీసు అబ్జర్వర్ విపుల్ కుమార్ నిఘా టీములకు సూచించారు. సోనువారం నాడు ఆయన కలెక్టరేటులో ఏర్పాటు చేసిన ఎఫ్ ఎస్ టి, వి ఎస్ టి, ఎస్ ఎస్ టి కంట్రోల్ రూమ్ పని తీరును పరిశీలించారు. నిఘా పటిష్టంగా అమలు చేయాలని, నగదు, మద్యం అక్రమ రవాణ పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని సూచించారు. అనంతరం కంట్రోల్ రూములో సి –విజిల్ ద్వారా వస్తున్న ఫిర్యాదులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కర రావు ఉన్నారు.

# కరువు అంతం... నా పంతం...!



**తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలు గత 60 సం. లుగా పడుతున్న హరిగోసను తెలంగాణ రాష్ట్ర ఏర్పడగానే మొట్టమొదటి సారిగా 2014లో ఈ నియోజకవర్గ ప్రజలు తనను గెలిపించారు. ముఖ్యమంత్రి కేసిఆర్ చోరువతో కరువు ప్రాంతమైన తుంగతుర్తిని నేడు పచ్చని పంటపోలాలతో కరువును అంతం చేశామని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిషోర్‌కూమార్ అన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మనం ప్రతినిధితో ప్రత్యేకంగా ముచ్చటించారు.**

సూర్యాపేట నవంబర్ 13 మనం ప్రతినిధిః

**2లో**

- మోత్కూర్, శాలిగౌరారం భూములకు సాగు నీరు అందిస్తాం
- ఇప్పటికే బిఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వర జాలలతో సస్యశ్యామలం చేసింది
- తుంగతుర్తి వంద పడకల ఆసుపత్రితో కార్పోరేట్ వైద్య సేవలు
- స్వలాభం కోసం.... స్వార్థంతో పార్టీ మారుతున్న వైనం
- హ్యాట్రిక్ విజయాన్ని అందిస్తే సెగ్మెంట్‌లో అద్భుతాలు సృష్టిస్తాం
- భస్వాపురం ప్రాజెక్ట్‌తో సెగ్మెంట్‌లో 50 వేల ఎకరాల అధనపు సేధ్యం
- గడిచిన తొమ్మిదిన్నర సం. లలో సంక్షేమం, అభివృద్ధికి రూ. 6వేల కోట్లు
- మనం..... ప్రతినిధితో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిషోర్



### దీపావళి పర్వదినాన తన స్వగ్రామంలో

## మంత్రి ఆత్మీయ పలకరింపు

- లింగమ్మ బాగున్నావా!
- గంగయ్య ఆరోగ్యం ఎట్లుంది?
- సోమయ్య ఊర్లో అందరూ బాగున్నారా.
- మెట్లపై కూర్చుని గ్రామస్తులతో మమేకం
- మంత్రి హోదాలో ఉన్నా జగదీష్‌రెడ్డి సింప్లిసిటికి గ్రామస్తులు ఫిదా
- ఎన్నికల ప్రచార సరళి, 10ఏళ్లలో బీఆర్ఎస్ విజయాలపై గ్రామస్తులతో మాటా...మంతీ
- మంత్రి మాటలతో గ్రామస్తుల ఏకీభావం, బీఆర్ఎస్‌కు జై కొట్టిన జనం



**నాగారం, నవంబర్13(మనం న్యూస్):** దీపావళి పర్వదినాన స్వగ్రామం నాగారంలో రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి తన గ్రామస్తులతో మమేకమయ్యారు. లింగమ్మ బాగున్నావా! గంగయ్య ఆరోగ్య ఎట్లుంది? అంటూ పెద్దలను అప్యాయంగా పలకరించారు. తన ఇంటి ఆవరణలో మెట్లపై కూర్చుని గ్రామస్తులతో మమేకం అయ్యారు. ఊరు బాగుగోలను, గ్రామస్తుల క్షేమ సమాచారాలను అడిగి తెలుసుకున్నారు. మంత్రి మోదాలో ఉన్న తమలో ఒకరిగా జగదీష్‌రెడ్డి కలుపుగోలు తనానికి సింప్లిసిటికి గ్రామస్తులు ఫీదా అయ్యారు. ప్రస్తుత ఎన్నికల ప్రచార సరళి, 10ఏళ్లలో బీఆర్ఎస్ విజయాలపై గ్రామస్తులతో మాటా......మంతి నిర్వహించారు. కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. పొరపాటున కాంగ్రెస్ గెలిస్తే 24గంటల కరెంట్, పెన్షన్ కట్ అవడం ఖాయమని 10 ఏళ్లుగా అభివృద్ధి చెందిన వ్యవసాయ రంగం తిరిగి సంక్షోభంలోకి వెళుతుందన్నారు. ఇంటికి తండ్రిలా ఆలోచించే ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో ఎవరికి ఏమి కావాలో అన్ని తెలుసన్నారు. వారి ఆలోచన నుండి వచ్చినవే **మిగతా 2లో...**

## సోషల్ మీడియా నందు అనుచిత వ్యాఖ్యలు...

## అనుచిత పోస్టింగ్‌లు చేసిన వారిపై కేసులు నమోదు



- సూర్యాపేట టౌన్, మునగాల పోలీస్ స్టేషన్ల నందు నమోదు
- పోస్ట్ చేసిన వారి మొబైల్స్, ల్యాప్ టాప్‌లు సీజ్, అడ్మిన్‌లపై కూడా చర్యలు
- ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున పౌరులు బాద్యతగా నడుచుకోవాలి

**సూర్యాపేట, సెప్టెంబర్13 (మనం న్యూస్):** సోషల్ మీడియా నందు అనుచిత వ్యాఖ్యలు అనుచిత పోస్టింగ్‌లు చేసిన వారిపై కేసులు నమోదు చేస్తామని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ సందర్భంగా జిల్లాలో ఎన్నికల నియమావళి జిల్లా యంత్రాంగం **మిగతా 2లో...**



## బుద్ధ వనంలో ఘనంగా ధమ్మ దీపోత్సవం

- **ప్రారంభించిన ప్రకాష్‌అంబేద్కర్**

**నాగార్జునసాగర్ నవంబర్ 13 మనం న్యూస్:** నాగార్జున సాగర్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన బుద్ధవనం ప్రాజెక్టులో రెండో ధమ్మ దీపోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించామని బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య తెలిపారు. వేలకు పైగా దీపాలతో అలంకరించిన బుద్ధ **మిగతా 2లో...**

## అధికారంలోకి వస్తాం....

## 6గ్యారంటీ పథకాలు అమలు చేస్తాం

- హుజూర్‌నగర్ నియోజకవర్గం అభివృద్దే లక్ష్యం
- ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**3లో**



## సోషల్ మీడియా నందు అనుచిత వ్యాఖ్యలు... అనుచిత పోస్టింగ్‌లు చేసిన వారిపె కేసులు నమోదు

(మొదటి పేజి తరువాయి)

పటిష్ఠంగా అమలు చేయడం జరుగుతుందని సోషల్ మీడియా సైట్లపై ప్రత్యేక నిఘా ఉంచామని తెలిపారు. జిలాల ఎన్నికల అధికారి, పోలీస్‌శాఖ ఆద్వర్యంలో సోషల్ మీడియా మానిటరింగ్ సెంటర్‌లు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు. వాట్సప్ గ్రూప్‌ల నందు రాజకీయ నాయకులు, రాజకీయ పార్టీలను ఉద్దేశించి అనుచిత వాఖ్యలు, అనుచిత ఫోటోలు పెట్టినందుకు సంబంధిత బాధితుల ఫిర్యాదు మేరకు సూర్యాపేట పట్టణ పీఎస్ నందు ఒక కేసు, కాంటేస్టింగ్ అభ్యర్దులను కించపరిచేలా ఇతరులను రెచ్చగొట్టేలా స్టేటస్‌లో ఫోటోలు పెట్టినందుకు బాధితుల ఫిర్యాదు మేరకు మునగా పీఎస్ నందు మరో కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. వాట్సప్ ఆడ్మిన్‌పై కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## బుద్ధ వనంలో ఘనంగా ధమ్మ దీపోత్సవం

(మొదటి పేజి తరువాయి)

వనంలో ఆదివారం సాయంత్రం ఎంట్రన్స్ ప్లాజా లోని అశోక ధర్మచక్రం వద్ద ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనవడు మాజీ పార్లమెంటు సభ్యుడు భారిప బహుజన్ మహాసంగ్ పార్టీ అధ్యక్షులు ప్రకాష్ యశ్వంత్ అంబేద్కర్ ప్రారంభించారని ఆయన అన్నారు. మొదటి దీపాన్ని వెలిగించిన ప్రకాష్ అంబేద్కర్ ముందు నడవగా మహాస్తుపం వరకు జరిగిన ధమ్మ దీప యాత్రలో మల్లేపల్లి లక్ష్మయ్య, ఈమని శివనాగిరెడ్డి,కె.సూధన్ రెడ్డి, కేకే రాజా, కె ఎన్ ఎం మూర్తి,డి ఆర్ శ్యాంసుందర్ రావు ఇంకా స్థానిక బుద్ధ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రకాష్ అంబేద్కర్ మాట్లాడుతూ మంచి చెడులను విశ్లేషించి మంచిని మాత్రమే స్వీకరించే నైతికను జీవన విధానంగా బోధించిన బుద్ధుని మార్గం ఆచరణీయమని రాగల రోజుల్లో బుద్ధవనం అంతర్జాతీయ బౌద్ధ పర్యటక కేంద్రం అవుతుందన్నారు. మల్లేపల్లి లక్ష్మయ్య దమ్మ దీపోత్సవ నేపథ్యాన్ని వివరించి ఇక ముందు కూడా క్రమం తప్పకుండా ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తామన్నారు
అంతకుముందు బుద్ధవనం బుద్ధిష్ట్ ఎక్స్పర్ట్ కన్సల్టెంట్ డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి బుద్ధవనం ప్రత్యేకతలను ప్రకాష్ అంబేద్కర్ కు వివరించారు బుద్ధ పాదాల వద్ద పుష్పాంజలి ఘటించిన అంబేద్కర్ ఇటీవల మహాస్తుభంలో ప్రతిష్టించిన బుద్ధ దాతువులకు ప్రత్యేక పూజలు చేశారు అనంతరం ఆకాశదీపాన్ని గాలిలోకి వదిలి దమ్మ దీపోత్సవం లో పాల్గొనటం ఆనందాన్నిచ్చిందన్నారు. ఆతరువాత మల్లెపల్లి లక్ష్మయ్య బుద్ధవనం అధికారులు వందల సంఖ్యలో స్థానికులు , నల్గొండ,మిర్యాలగూడ, హాలియా, పెద్దవూర నుంచి అధిక సంఖ్యలో భౌద్దాభిమానులు చేతిలో దీపాలను ధరించి ప్రకాష్ అంబేద్కర్ కుటుంబ సభ్యులతో కలిసి ఉత్సవంలో పాల్గొన్నారని మల్లేపల్లి లక్ష్మయ్య తెలిపారు.

## దీపావళి పర్వదినాన తన స్వగ్రామంలో మంత్రి ఆత్మీయ పలకరింపు

(మొదటి పేజి తరువాయి)

కళ్యాణలక్ష్మి, రైతు బంధు, రైతు భీమా, మిషన్ భగీరథ వంటి పథకాలు అన్నారు. ఈతరహా పథకాలు దేశంలో ఎక్కడా లేవన్నారు. మళ్లీ గెలిపిస్తే పెన్షన్ రూ. 5016/-, దివ్యాంగులకు రూ. 6000/-,చ సౌబాగ్య లక్ష్మి ద్వారా మహిళలకు రూ. 3000/- ఎవరైనా పేదలందరికి గృహలక్ష్మి, ద్వారా పక్కా ఇళ్లు నిర్మాణం తెల్ల రేషన్ కార్డుదారులందరికి సన్న బియ్యం, మహిళా సమాఖ్యలకు సొంత భవనాలు అగ్రవర్ణం పేదలకు గురుకులాలు, రైతు బంధు 16000/- రైతు బీమా తరహాలో భూమి లేని ప్రతి పేదవాడికి కేసీఆర్ బీమా రూ. 5లక్షల వంటి పథకాలు వస్తాయన్నారు. కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాద్యం అన్న మంత్రి మాటలతో ఏకీభవించిన గ్రామస్తులు బీఆర్ఎస్‌కు మూకుమ్మడిగా జై కొట్టారు.

# కరువు అంతం... నా పంతం...!

**సూర్యాపేట నవంబర్ 13 మనం ప్రతినిధిః** తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలు గత 60 సం. లుగా పడుతున్న హరిగోసను తెలంగాణ రాష్ట్ర ఏర్పడగానే మొట్టమొదటి సారిగా 2014లో ఈ నియోజక వర్గ ప్రజలు తనను గెలిపించారు. ముఖ్యమంత్రి కేసిఆర్ చోరువతో కరువు ప్రాంతమైన తుంగతుర్తిని నేడు పచ్చని పంటపోలాలతో కరువును అంతం చేశామని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిషోర్‌కూమార్ అన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మనం ప్రతినిధితో ప్రత్యేకంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై మాట్లాడారు...... హత్య రాజకీయాలతో అట్టుడికిన నేలలో నేడు ప్రశాంతమైన వాతవరణంలో కరువు దరిదాపుల్లోకి రాకుండా ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన కాళేశ్వర జలాలతో బీడు భూములను పంట పోలాలుగా మార్చామని గుర్తు చేశారు. దీంతో సాగు విస్తీర్ణం పెరిగి అన్నదాతలు ఆర్థికంగా స్థిరపడ్డారని చెప్పుకుంటువచ్చారు. అంతేకాకుండా అభివృద్ధి సంక్షేమం పేరుతో సెగ్మెంట్‌లో తొమ్మిదిన్నర సంవత్స రాల కాలంలో రూ. 1955.71 కోట్ల అభివృద్ధి పనులు సంక్షేమం ద్వారా రూ. 3446.96 కోట్లు తీసుకువచ్చా మని వెల్లడించారు. ముఖ్యమంత్రి కేసిఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన దళిత బంధు పథకం అమలులో నా నియోజకవర్గంలోని తిరుమలగిరి మండలాన్ని పైలట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేయడంతో 2407మంది దళిత కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కునేలా చేశామని పేర్కోన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం కేంద్రంలో రూ. 44 కోట్లతో వంద పడకల ఆసుపత్రి పూర్తికాగానే ప్రజలకు కార్పోరేట్ తరహ వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని అన్నారు. రాబోయే రోజుల్లో భస్వాపురం నుండి భూనాది కాలువల ద్వారా మోత్కూర్, శాలిగౌరారం మండలంలోని పెద్ద చెరువుకు నీరు అందించడంతో బీడు భూములు పచ్చని పంట పోలాలుగా మారేలా చేయడమే తన ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ రెండు మండలాలతో పాటు దేవాదుల ఎత్తిపోతల నుండి గోదావరి జ లాలతో తిరుమలగిరి, తొండ, తాటి పాముల, నందాపురం, అంన ంతారం ఇలా మూడు మండలాలు కలిపి సూమారు 50వేల ఎకరాలు సాగు విస్తీర్ణం పెరుగుతుందన్నారు.

**రూ. 40 కోట్లతో మోత్కూర్, తిరులమగిరి పట్టణాల అభివృద్ధి**

నియోజకవర్గంలోని నూతనంగా ఏర్పాటు అయిన మోత్కూర్, తిరుమలగిరి మున్సిపాలిటీలకు తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ కింద కేసిఆర్, కేటిఆర్ హామీలతో రూ.40కోట్ల నిధులను ఇప్పటికే కేటాయి ంపు జరిగిందని, దీంతో రెండు మున్సిపాలిటీ పట్టణాలలో నెలకొన్న సమస్యలతో పాటు మౌళిక వసతులు కల్పించి ఎలాంటి సమస్యలు లేకుండా యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేస్తామని ప్రజలకు హామి ఇచ్చారు.

**స్వలాభం కోసం పార్టీని వీడుతున్న నాయకులకు ప్రజలే బుద్ధి చెబుతారు**

పార్టీలోని కొంతమంది నాయకులు తమ స్వాలాభ కాంక్షతోనే సొంత పార్టీ నుండి ఇతర పార్టీలకు మారుతున్నవారికి ప్రజలే బుద్ధి చెబుతారని ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి విమర్శించారు. ఇతర పార్టీలు పదవు లు, డబ్బు, ఇతర ఆశలు చూపడంతోనే నాయకులు కొందరు పార్టీని వీడుతున్నారని, రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో, నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ అత్యధిక మేజార్టీతో విజయం సాధించి గులాబి జెండ ఎగరడం ఖాయమని జోస్యం చెప్పారు. ప్రజల బలం, ఆశీర్వాదంతోనే గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు.

**సెగ్మెంట్‌లో దళితుందరికి దళితబంధును అందిస్తాం**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన దళితబంధు పథకం తుంగతుర్తి నియోజకవర్గ దళిత కుటుంబాలన్నింటికి అందిస్తామని, స్వయంగా ముఖ్యమంత్రి కేసిఆర్ తిరుమలగిరి ఎన్నికల ప్రచార సభలో ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. దీనిలో భాగంగానే ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొద టిగా సెగ్మెంట్‌లోని ఉన్న సూమారు 15వేల దళిత కుటుంబాలకు వెంటనే లబ్ధి చేకూరుస్తామన్నారు.

**హ్యాట్రిక్ విజయం అందిస్తే అద్భుతాలు సృష్టిస్తాం**

నియోజకవర్గ ప్రజలు తనను మూడవసారి ఆశీర్వదించి అసెంబ్లీకి పంపిస్తే ఇంకా నియోజక వర్గంలో మరిన్ని అద్భుతాలు సృష్టించి సెగ్మెంట్ ప్రజల రుణం తీర్చుకుంటామని గాదరి కిషోర్‌కూ మార్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అభివృద్ధి సంక్షేమంలో రాష్ట్రంలోనే సెగ్మెంట్‌ను ప్రథమ స్థానం లో నిలబెడతానని, ప్రజలకు ఇచ్చిన హామీలతోపాటు అధనంగా విద్య, వైద్యం, ఉపాధి కల్పనకు కృషి చేస్తామని ప్రజలకు హామి ఇచ్చారు.

# సీఎం కేసీఆర్‌తోనే తండాల అభివృద్ధి

- మంత్రి జగదీష్‌రెడ్డి
- గ్రామ పంచాయతీలకు దీటుగా తండాలను అభివృద్ధి చేసింది బీఆర్ఎస్
- బంజారాలకు కాంగ్రెస్ చేసింది శూన్యం
- ఆపార్టీని నమ్మితే కర్ణాక కష్టాలే
- మోసపూరిత హామీలకు కేరాఫ్ అడ్రస్ హస్తం
- నాడు శివారు పల్లెలు.......నేడు స్వయం పాలన గ్రామాలు
- నాడు కన్నీటి కడలిలు.............నేడు సాగు తాగునీటికి నెలవులు

**సూర్యాపేట, సెప్టెంబర్13(మనం న్యూస్)ః** ప్రజా సంక్షేమం కోసం గ్రామాలు, తండాలు, పట్టణాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న పార్టీ బీఆర్ఎస్‌ని సూర్యాపేట బీఆర్ఎస్ అభ్యర్థి, రాష్ట్రమంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. సూర్యాపేట నియోజకవర్గంలోని చివ్వెంల మండలంలోని పాచ్యానాయక్‌తండ, భద్యతండా, పిల్లల జగ్గుతండా, అక్కలదేవిగూడెం, జయరాం గుడితండా, చందుపట్ల,మెగ్గాయగూడెం, బీమ్లాతండా, తిమ్మాపురం, పాండ్యనాయక్‌తండా, రాజుతండా, జగ్గుతండాలలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ



500మంది జనాబా దాటిన తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా మార్చి తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా మార్చి తండాల రూపురేఖల మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే సాధ్యమైందన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడే కాంగ్రెస్, బీజేపీ ఇతర పార్టీల నాయకులకు ప్రజలు, అభివృద్ధి గుర్తుకు వస్తాయన్నారు. పల్లె ప్రగతి హరితహారం వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సర్కార్ ప్రత్యేక నిధులను అందించడంతో నేడు తండాలు, గ్రామాలు పట్టణాలను తలపిస్తున్నాయన్నారు. సీసీరోడ్లు, ఇంటింటికి నల్లాలు, వీధి దిపాలు శ్మాశాన వాటికలు, డంపింగ్‌యార్డు, చెత్త సేకరణ ట్రాక్టర్లు, హరితహారం మొక్కలు ఇలా ఎన్నో అభివృద్ధి పనులతో తండాల రూపురేఖల మారాయన్నారు. ప్రజలు మరోసారి తనను ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని కోరారు. బంజారాలకు కాంగ్రెస్ చేసింది శూన్యంని మంత్రి ఆపార్టీని నమ్మితే కర్ణాటక కష్టాలే ఇక్కడా పునరావృతం అవుతాయని తెలిపారు. మోసపూరిత హామీలకు అడ్రస్ హస్తం పార్టీ అంటూ ఎద్దేవా చేశారు. సూర్యాపేట ప్రజలకు కాంగ్రెస్ పాలకుడు చేసింది ఏమి లేదన్నారు. కాంగ్రెస్ ఓటేస్తే వారికి పదవులే తప్పా ప్రజలకు చేసేది ఏమీ ఉండదన్నారు. బీఆర్ఎస్ పార్టీ మరోసారి అధికారంలోకి వస్తే తండాలను మరితంగా అభివృద్ధి చేయడంతో పాటు చెప్పిన హామీలన్నింటిని కూడా నెరవేరుస్తామని పేర్కొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలిః జడ్పీ చైర్ పర్సన్

ఫోటో నెంః 13 ఎస్సార్పిటి 03- సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్ పర్సన్





**సూర్యాపేట టౌన్ నవంబర్ 13 మనం న్యూస్ః** వానకాలం రైతులు పండించిన పంటను విక్రయించేందుకు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు వచ్చే కర్షకులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మౌళిక వసుతులు కల్పించాలని జడ్పీ చైర్ పర్సన్ గుజ్జ దీపిక అన్నారు. సోమవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... గ్రామాలలో నెలకొన్న సమస్యలు, శిథిలావస్థలో ఉన్న విద్యుత్ స్తంభాలను గుర్తించి వాటిని సరిచేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. గ్రామాలలో పిహెచ్సి, పల్లె దవఖానలలో ప్రజలకు ఆరోగ్య సేవల విషయంలో ఏలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని తెలిపారు. అధికారులు సమావేశానికి తప్పకుండా రావాలని, రాని పరిస్థితిలో ఉంటే తప్పకుండా కార్యాలయానికి, తనకు తెలపాలన్నారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ..... రైతులు తమ పంటపోలాల్లో వినియోగించిన సీడ్స్ విషయంలో నష్టపోయిన వారికి వ్యవసాయ శాఖ అధికారులు పరిహారం, ఇటీవల కురిసిన వర్షాలకు కోతకు వచ్చిన పంటపోలాలు నెలకు ఒరిగిపోయాయని వారికి పరిహారం చెల్లించాలని, గ్రామశాఖలో పని చేసే సిబ్బందికి జీతాలు కొన్ని నెలలుగా ఇవ్వడంలేదని, చాలా ఏళ్లుగా పని చేస్తున్న సిబ్బందిని కొంతమందిని సర్పంచ్లు ఇష్టానుసారంగా తీసివేస్తున్నారని హుజుర్నగర్ జడ్పీటిసి, ఎంపిపి సైదిరెడ్డి, శ్రీనివాస్లు సభదృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా రైతుబంధు గురించి అడుగగా ఈ నెల చివరి వరకు వస్తుందని వ్యవసాయఅధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సిఈఓ సురేష్, ప్రజా ప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అధికారంలోకి వస్తాం.... 6గ్యారంటీ పథకాలు అమలు చేస్తాం

– హుజూర్నగర్ నియోజకవర్గం అభివృద్దే లక్ష్యం

– ఎంపీ ఉత్తమ్కుమార్రెడ్డి

**హుజూర్నగర్, నవంబర్11,మనంన్యూస్ః** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ప్రజలకిచ్చన 6గ్యారంటీ పథకాలు కచ్చితంగా అమలు చేస్తామని ఎంపీ ఉత్తమ్కుమార్రెడ్డి అన్నారు. పట్టణంలోని ఫణిగిరి గట్టు వద్ద వివిధ పార్టీలకు చెందిన ముఖ్యనాయకులు వారి అనుచరులతో కలిసి ఎంపీ ఉత్తమ్కుమార్రెడ్డి సక్షమంలో కాంగ్రెస్లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... గత కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో నేను మంత్రిగా ఉన్న సమయంలో ఫణిగిరి గుట్ట వద్ద దేవదాయ పరిధిలో ఉన్న ల్యాండ్ను గృహ నిర్మాణ శాఖకు కొనుగోలు చేసి పట్టణంలోని నిరుపేదలకు ఇండ్లు అందించే లక్ష్యంతో మోడల్ కాలనీ నిర్మించానని టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నేటికిని పేదలకు పంచలేదన్నారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అధికారంలోకి రాగానే అర్హులైన పేదలకు మోడల్ కాలనీ ఇండ్లను పంచుతానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, కౌన్సిలర్లు కోతి సంపత్రెడ్డి, కస్తాల శ్రావన్, వీర్లపాటి గాయత్రి భాస్కర్, సతీష్, యడ్ల విజయ్, ముఖ్యనాయకులు ఆదెర్ల శ్రీనివాస్, అల్లం ప్రభాకర్రెడ్డి, తేజవత్ రవినాయక్; సైదులునాయక్, కుక్కడపు మహేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.



**ప్రచారం...** పట్టణంలోని పలు వార్డులలో, బూత్లలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మేల్యే అభ్యర్థి ఎంపీ ఉత్తమ్కుమార్రెడ్డి నీ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు ఇంఛార్జ్లు మాట్లాడుతూ... తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఎన్నికల హామీలు 6గ్యారెంటీ పథకాలు 100శాతం అమలు చేస్తామన్నారు. ఉత్తమ్కుమార్రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. 210బూత్లో యడ్ల విజయ్ల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేటి నుండి కార్తీకమాసం

– కార్తీక శోభను సంతరించుకున్న శివాలయాలు

**హుజూర్నగర్,నవంబర్13,మనంన్యూస్ః** పవిత్ర కార్తీకమాస పూజ కార్యక్రమాలు నేటి నుండి ప్రారంభ కానున్నాయి. కార్తీక మాసం తొలి రోజు నుండి ప్రతిరోజు భక్తులు తెల్లవారుజామున దర్శించుకుని ఆలయాల్లో దీపారాధన చేసి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తారు. శివాలయాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా దేవదాయ శాఖ, ఆలయ కమిటీల ఆద్వర్యంలో అన్ని ఏర్పాటు చేశారు. పట్టణంలోని శ్రీపార్వతి భీమలింగేశ్వరస్వామి దేవాలయంలో కార్తీక మాసంలో ప్రతిరోజు ఉత్సవ మూర్తికి పంచామృతాలతో అభిషేకాలు, ప్రత్యేక పూజలు, అర్చనలు, గణపతి పూజ, రుద్రాభిషేకాలు, హోమాలు, గోపూజలు వేదపండితుల ఆద్వర్యంలో ఘనంగా నిర్వహిస్తారు. కార్తీక మాసం ప్రారంభం మొదటి రోజు 14న మంగళవారం శివాలయంలో గణపతిపూజ, గోపూజ, అభిషేకాలు, 17న శుక్రవారం నాగుల చవితి, 20న సోమవారం ఏకదశ రుద్రాభిషేకాలు, 23న గురువారం కోటిదీపోత్సవ పూజలు, 27సోమవారం ఏకదశ రుద్రాభిషేకాలు, డిసెంబర్1 శుక్రవారం లక్ష కుంకుమార్చన పూజలు,4న సోమవారం రుద్రాభిషేకాలు, 8న శుక్రవారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు,11సోమవారం మాస శివరాత్రి సహస్ర లింగార్చన పూజలు, 13బుధవారం శివపార్వతుల కల్యాణం, 14 గురువారం స్వామివార్ల ఊరేగింపు, 16నశనివారం పవలింపు సేవ, 18న సోమవారం అభిషేకాలు, ముగింపు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ గుజ్జుల కొండారెడ్డి, ఆలయ కమిటీ చైర్మణ్ బెల్లంకొండ అమర్, ధర్మకర్తలు శ్రీనివాస చారి, శీలం సైదులు, పెద్ది పుష్ప, బొప్పని రాము, అర్చకులు రవిశర్మ తెలిపారు.





# నిరుద్యోగులంతా ఏకం కావాలిః వట్టె



**సూర్యాపేట టౌన్ నవంబర్ 13 మనం న్యూస్ః** అవినీతి ప్రభుత్వాన్ని కూలదోయడానికి నిరుద్యోగులంతా ఏకంకావాలని బిఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు ఆయన సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... ప్రజల కోసం ఏదైనా చేయాలని మంత్రిని అడిగితే తనపై అక్రమ కేసులు బనాయించి బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్ఎస్ ప్రవీణ్ను సిఎంగా గెలిపిస్తే ప్రజలందరికి నాణ్యామైన విద్య, వైద్యం అందించేందుకు కృషి చేస్తారని అన్నారు. 26వేల కోట్ల రూపాయలను నిరుద్యోగుల నుంచి వసూలు చేసిన దొంగ ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు. నిరుద్యోగులందరు రాబోయే ఎన్నికల్లో ఏనుగు గుర్తును ఓటు వేసి గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలోని పలు మండలాలు, పట్టణానికి చెందిన పలువురు పార్టీ కండువ కప్పుకున్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**జాజిరెడ్డిగూడెం, నవంబర్14 (మనం న్యూస్)ః** జాజిరెడ్డిగూడెం గ్రామశాఖ ఆధ్వర్యంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీకి చెందిన బొల్లం మల్లయ్య, బొల్లం నాగేష్, ఎల్లంల మధు, బైరిక నరేష్, బూడిద యోగి, బూడిద రాజేష్, పరేపాటి కిరణ్కుమార్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ ప పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నర్సింగ శ్రీనివాస్గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోరపాక సత్యం, యూత్ అధ్యక్షుడు శిగ నసీర్గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు నర్సింగ కృష్ణమూర్తి, దాసరి సోమయ్య, మామిడి సత్యనారాయణ, తాటిపాముల జలేందర్, బింగి కృష్ణమూర్తి, మామిడి నాగరాజు, సైదుల కిరణ్కుమార్, నర్సింగ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# పిల్లి శ్రీనివాస్ కుటుంబానికి ఆర్థికసాయం



**హుజూర్నగర్,నవంబర్13,మనంన్యూస్ః** పట్టణంలోని 1వ వార్డు మాజీ కౌన్సిలర్ పిల్లి శ్రీనివాస్ ఇటీవల ఆకాల మరణం చెందారు. వారి కుటుంబానికి మున్సిపల్ మాజీ పాలకవర్గం సభ్యులు రూ. 55వేల రూపాయల ఆర్థికసాయం సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ మాట్లాడుతూ... పిల్లి శ్రీనివాస్ మంచి వ్యక్తిగా, కౌన్సిలర్గా గుర్తింపు పొంది ఆకాల మరణం చెందడం చాలా బాధకరమని వారి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జక్కుల వెంకయ్య, మాజీ వైస్ చైర్మన్ దొంతిరెడ్డి సంజీవ్రెడ్డి, మాజీ కౌన్సిలర్లు తన్నీరు మల్లిఖార్జున్, యల్లావుల రాములు, జడ శ్రీనివాస్, తేజవత్ రవినాయక్, కంకనాల పుల్లయ్య, కుక్కడపు కాశయ్య, బెల్లంకొండ శ్రీనివాస్, వల్లపుదాసు కృష్ణ, కామిశెట్టి రవి, మీసాల కిరణ్, చింతకాయల రాములు, యర్రంశెట్టి పిచ్చయ్య, తాళ్ళపల్లి బ్రహ్మారెడ్డి, నందిగామ శంభయ్య, కోట ఉమ సతీష్లు ఆర్థికసాయం చేశారు.

## సీపీఐఎం అభ్యర్థి మల్లు లక్ష్మిని గెలిపించండి



**గరిడేపల్లి,నవంబర్13,మనంన్యూస్:** నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతున్న హుజూర్‌నగర్ నియోజకవర్గ, సీపీఐఎం అభ్యర్థి మల్లు లక్ష్మిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఐఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామంలో సీపీఎం పార్టీ మండల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ... కార్పొరేట్ రాజకీయాలు నడుపుతున్న బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ప్రజలకిచ్చిన హామీలు అమలు చేసే పార్టీలు కావన్నారు. ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే చట్ట సభలలోకి పార్టీ సీపీఐ పార్టీ అభ్యర్థులను పంపించాలన్నారు. డబ్బులతో ఓట్లను కొనుగోలు చేసే పార్టీలను నమ్మకుండా ప్రజా ఉద్యమాల సారథులైన మల్లు లక్ష్మిని గెలపించాలని కోరారు. శాసన సభలో కమ్యూనిస్టులు లేకపోవడం మూలంగా కార్మికుల, ఉద్యోగ, నిరుద్యోగ యువతి కార్మికుల, యువకుల, విద్యార్థుల చేతి వృత్తిదారుల దళిత, గిరిజన, మైనార్టీల సమస్యల చర్చకు రావడం లేదన్నారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి ఎస్కే.యాకూబ్, మాజీ సర్పంచ్ రాసముల రామస్వామి, దోసపాటి భిక్షం, అంబటి భిక్షం, శ్రీనివాస్, మట్టయ్య, మైబలి, సోమయ్య, వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, హుస్సేన్ పాల్గొన్నారు.

## చందుపట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇంటింటి ప్రచారం



**నకిరేకల్, నవంబర్ 13,(మనం న్యూస్):** నకిరేకల్ మండలంలోని చందుపట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇంటింటి ప్రచారంలో పాల్గొని,చెయ్యి గుర్తుకు ఓటు వేసి,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశాన్ని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి రావడం వలన కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించి, ఓట్లను అభ్యర్థించారు. ప్రజల జీవితాల్లో మార్పు రావాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించి, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ని అధికారంలోకి తీసుకురావాలని కోరారు.ప్రచారంలో పాల్గొన్న వారిలో గ్రామ శాఖా అధ్యక్షుడు రంగారెడ్డి, కొప్పు సత్తయ్య, పుట్ట సత్యనారాయణ, మధు, వెంకటాచారి,లక్ష్మినారాయణ,సైదులు, రాజు, శివ, సందీప్, యంగేందర్, ప్రవీణ్,ఎల్లేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## బిఎల్ఆర్ ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**అడవిదేవులపల్లి, నవంబర్ 13, (మనం న్యూస్ ):** బిఎల్ ఆర్ ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతావత్ శంకరనాయక్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమీక్ష సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్ ,మండల పార్టీ అధ్యక్షులు రమావత్ బాలు నాయక్‌లతో కలిసి అయన పాల్గొన్నారు. ఈ సందర్బంగాజిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతావత్ శంకరనాయక్ 15. 16. తేదీలలో మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బి ఎల్ ఆర్ ప్రచార కార్యక్రమం ఉన్నది కావున ఈ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరినారు.అన్ని గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గోపగాని హనుమంతు, బండి నాగేశ్వరరావు, కలకొండ హరీష్ హనుమయ్య రామావత్ దశరథ రామ్, బిక్షం, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా అభిమానాన్ని చూసి ఓర్వలేకే అసత్య ఆరోపణలు

- మార్పు కోసమే రాజకీయాల్లోకి వచ్చా
- ఓజో ఫౌండేషన్ చైర్మన్, ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లుట్ల రఘు



**హుజూర్‌నగర్,నవంబర్13,మనంన్యూస్:** నేను ఎన్నికల నుండి తప్పుకుని కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు ఇస్తున్నానని సోషల్ మీడియా ద్వారా చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని నాపై ప్రజలు చూపిస్తున్న అభిమానాన్ని చూసి ఓర్వలేకే అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఓజో ఫౌండేషన్ చైర్మన్, ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లుట్ల రఘు అన్నారు. పట్టణంలోని పార్టీ క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... గత 3సంవత్సరాలుగా ఓజో ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతున్నానని నిరుపేదలకు ఆర్థికసాయం, నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందులకు ఉచితంగా శిక్షణ ఇప్పించడం, గుడి-బడులకు ఆర్థిక సహాయం అందిస్తూ అన్ని వర్గాల ప్రజల అభిమానాన్ని సంపాదించుకున్నానన్నారు. సమాజంలో మార్పు కోసమే రాజకీయాల్లోకి వచ్చానని సింహం గుర్తుపై ఎమ్మెల్యే అభ్యర్థిగా ఒంటరిగా పోటీ చేస్తున్న తనపై కొంతమంది రాజకీయ ఉద్దండులు వారి అనుచరులతో నేను పోటీ నుండి తప్పుకుని వారి మద్దతు ఇస్తున్నట్లు సోషల్ మీడియా ద్వారా అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని హుజూర్‌నగర్‌లో నేను ఎమ్మెల్యేగా 100శాతం గెలుస్తానని నిత్యం ప్రజల మధ్యే ఉండి వారి సమస్యలను తీర్చి అభివృద్ధి చేస్తానన్నారు. నాపై ఆరోపణలు చేసే వారికి రాజకీయ సన్యాసం తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో ఓజో ఫౌండేషన్ నియోజకవర్గ ఇంఛార్జ్ కుక్కల వెంకన్న, ఓజో ఫౌండేషన్ సభ్యులు, అనుచరులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కమిటీల పేరిట మాదిగలను మోసం చేస్తున్న బిజెపి ప్రభుత్వం

- మాదిగల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టిన మందకృష్ణ.
- విశ్వరూప సభలో స్పష్టమైన హామీ ఇవ్వకుండా మాదిగలను మోసం చేసిన నరేంద్ర మోడీ:టిఎమ్ఆర్పిఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి చింతా బాబు మాదిగ.



**కోదాడ,నవంబర్ 13మనం న్యూస్:**మాదిగలకు వర్గీకరణ పట్ల స్పష్టమైన హామీ ఇవ్వకుండా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాదిగలను మరోసారి మోసం చేశారని టి ఎమ్మార్పిఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి చింతాబాబు మాదిగ అన్నారు.సోమవారం కోదాడ పట్టణంలో జరిగిన నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతు 30 సంవత్సరాలుగా జరుగుతున్న ఉద్యమానికి గత ప్రభుత్వాలు కూడా కమిటీలు వేసి కాలయాపన చేసి మాదిగలకు స్పష్టమైన హామీ ఇవ్వకుండా మోసం చేశాయని ఇప్పుడు కూడా అదే రీతిలో ప్రధాని హోదాలో ఉన్న నరేంద్ర మోడీ వర్గీకరణకు కమిటీలు వేస్తామని అనడం సిగ్గుచేటు అన్నారు. నాడు అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో వర్గీకరణ చేపడతామని బిజెపి ప్రభుత్వం మాట ఇచ్చి తప్పిందన్నారు.రాష్ట్రంలో బిజెపి బలపడడానికి మందకృష్ణ మాదిగ తన స్వార్థం కోసం విశ్వరూప సభ పేరుతో మాదిగ జాతిని రాష్ట్రంలో జరగనున్న ఎన్నికల్లో ఓట్లు వేయించేందుకు కిషన్ రెడ్డితో కలిసి మాదిగలను మోసం చేస్తున్నారని ధ్వజం ఎత్తారు. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ నాడు ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తే నేటి వరకు పట్టించుకోవడం లేదన్నారు.ఈ సమావేశంలో నియోజకవర్గ ఇన్చార్జి బచ్చలకూర నాగరాజు, మండల అధ్యక్షులు పోలంపల్లి శ్రీను, చిలుకూరు మండల అధ్యక్షులు కందుకూరి నాగేశ్వరరావు, నారకట్ల ప్రసాద్, రామారావు, పిడమర్తి. బాబురావు, వెంకటేష్, వేణు,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన స్క్రూట్నీల పర్వం

- కోదాడ బరిలో 36 మంది అభ్యర్థులు: ఆర్ఓ సూర్యనారాయణ



**కోదాడ,నవంబర్ 13మనం న్యూస్:** 90 కోదాడ అసెంబ్లీ ఎన్నికల స్క్రూట్నీ ముగిసిందని 90 కోదాడ ఎన్నికల రిటర్నింగ్ అధికారి సూర్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గంలో మొత్తం 39 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయగా సోమవారం స్క్రూట్నీలో ముగ్గురు సరైన పత్రాలు సమర్పించకపోవడంతో వారిని తిరస్కరించినట్లు తెలిపారు. వారిలో 1) నూకల పద్మా రెడ్డి నోటరీ సమర్పించక పోవడం వలన స్క్రూట్నీలో తీసేయడం జరిగిందని అన్నారు. 2) చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి ప్రపోజల్ సంతకాలు చేయకపోవడం వలన స్క్రూట్నీలో తీసేయడం జరిగిందని అన్నారు. 3) చెవుల వెంకటేశ్వర్లు ప్రపోజల్ సంతకాలు చేయకపోవడం వల్ల స్క్రూట్నీలో తిరస్కరించడం జరిగిందని అన్నారు. 90-కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 39 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయగా 3గురు స్క్రూట్నీలో తిరస్కరించబడినారన్నారు. స్క్రూట్నీలో 36 మంది అభ్యర్థులు ఉన్నారని ఆర్ఓ సూర్యనారాయణ తెలిపారు.

## మానవత్వం చాటుకున్న దీవెన ఫౌండేషన్



**మనం న్యూస్ నాంపల్లి:** మానవత్వం చాటుకున్న దీవెన ఫౌండేషన్ చండూరు మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన దుబ్బాక వెంకన్న (37) రెక్క ఆడితే కానీ డొక్కాడని ఆ కుటుంబ పెద్దకు కారు ప్రమాదంలో వెన్నుముక విరగడంతో మెరుగైన వైద్యంకోసం ఇప్పటికే లక్షల రూపాయలు ఖర్చు చేసిన ఆ కుటుంబ పెద్ద మంచానికి పరిమితం కావడంతో ఆ కుటుంబం రోడున పడది ప్రముఖ దినపత్రికలో వచ్చిన కథానానికి స్పందించిన దీవెన ఫౌండేషన్ చైర్మన్ బుషిపాకా వెంకటయ్య ప్రమాదంలో గాయపడిన వెంకన్న ఆకుటుంబంనికి నెల రోజులకు సరిపడా నిత్యవసర సరుకులు కొంత నగదు ఆర్థిక సహాయం చేయడం జరిగినది ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ బుషిపాకా వెంకటయ్య మాట్లాడుతూ దీవెన ఫౌండేషన్ వృద్ధులకు అనాధలకు ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడంలో ఎల్లవేళలా ముందు ఉంటదని తెలియజేస్తున్న దీవెన ఫౌండేషన్ ద్వారా ముందు ముందు నెలకు సరిపడా నిత్యవసర సరుకులు ఆర్థిక సహాయమే కాకుండా నిరుపేదలకు ఉపాధి కల్పించాలనుకుంటున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో దివన ఫౌండేషన్ సభ్యులు మరియు పాల్గొన్నారు.

## రాజ్‌గోపాల్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి



**మర్రిగూడ, (నవంబర్ 13), మనం న్యూస్** :సిపిఐ బలపరుస్తున్న మునుగోడు శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఆకుల రఘుమయ్య విజ్ఞప్తి చేశారు. కొండూరులో జరిగిన సిపిఐ గ్రామ శాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ సమగ్ర అభివృద్ధి కోసం,బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం,మునుగోడు నియోజకవర్గ ప్రాంత అభివృద్ధి కోసం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని గెలిపించాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో శాఖ కార్యదర్శి ఈద మారయ్య, నాయకులు ఆకుల వెంకట్రామ్,వడ్డేమాని వెంకటయ్య,బడేటి పెద్దయ్య,కోన్ రెడ్డి పాపయ్య,ఈద నరసింహ, సాయిలు,జరుపుల రామారావు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గెలుపుతోనే అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి.. బిఎల్ఆర్

**వేములపల్లి నవంబర్ 13 (మనం న్యూస్):** వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డి గారి ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఆమనగల్లు గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డి గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హయాంలో అన్ని వర్గాల వారికి న్యాయం జరిగిందన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారం చేపట్టిన నాటి నుంచి తొమ్మిదేళ్లు రాష్ట్రంలో అరాచక పాలన గుండాయి జం, భూకబ్జాలుపెరిగాయన్నారు. ప్రభుత్వ పథకాలు కూడా కేవలం బిఆర్ఎస్ నాయకులకు మాత్రమే అందయే తప్ప తెలంగాణ ప్రజలకు



ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే ఆరు గ్యారింటిల పథకాన్ని ప్రజలకు కచ్చితంగా నెరవేరుస్తామని ప్రచారంలో భాగంగా ఆయన అన్నారు. అదేవిధంగా బి ఎల్ ఆర్ బ్రదర్స్ తరఫున కూడా ఒక ప్రత్యేక మ్యానిఫెస్టో పెట్టి అన్ని వర్గాల ప్రజలకు కావలసిన ప్రత్యేక మేనిఫెస్టో రూపొందించడం జరిగింద న్నారు. మిర్యాలగూడ నియోజకవర్గం రాష్ట్రంలో 119 నియోజకవర్గాలు అన్నీ కూడా మిర్యాలగూడ వైపు చూసే విధంగా భారీ మెజార్టీతో గెలిపించా లని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి నాయకులుచిరుమర్రి కృష్ణయ్య, ఎంపీపీ పుట్టల సునీత, సర్పంచి వల్లంపట్ల ఝాన్సీ, ఎంపీటీసీ పల్లా వీరయ్య, మండల పార్టీ అధ్యక్షుడు మాలికాం తరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్ముడ బోయిన అర్జున్, డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు రావ్ ఎల్లారెడ్డి, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలుపత్తిపాటి స్వరాజ్య లక్ష్మి, నాయకులు పుట్టాల కృపయా,పిల్లల సందీప్, అబ్రహం, వల్లపట్ల ప్రవీణ్, బంటు చొక్కా గౌడ్, రేగటి రవీందర్ రెడ్డి, పుట్టల శీను,నాగవెల్లి మధు, మాజీ జడ్పిటిసి దోస్పాటి శీను, మాతంగి చంటి, గంట నాగయ్య, గంట కిష్టయ్య పాల్గొన్నారు.

## ఆలేరులో ఎగిరేది కాషాయి జెండానే



**గుండాల, నవంబర్, 13, మనం న్యూస్:** గుండాల, రాబోయే ఎన్నికలలో ఆలేరు నియోజక వర్గంలో బిజెపి పార్టీ కాషాయ జెండా ఎగురుతుందని ఆలేరు నియోజకవర్గం బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పడాల శ్రీను తెలిపారు సోమవారం రోజున మండలంలోని బండ కొత్తపెల్లి వస్తా కొండూర్ పెద్ద పడిశాల తురకల షాపురం పాచిల్ల గుండాల గంగాపురం మరిపడిగా గ్రామాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడుతూ గత పది సంవత్సరాల బి ఆర్ ఎస్ పార్టీ పరిపాలనలో పేద ప్రజలకు ఎలాంటి ప్రయోజనం జరగలేదని నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించలేదని రోడ్ల పరిస్థితి దయనీయంగా ఉందని దళిత బంధు బీసీ బందు అమలు చేయలేదని అన్నారు మహిళలు నిరుద్యోగులు, ఉద్యోగులు రాబోయే ఎన్నికలలో బి ఆర్ ఎస్ పార్టీ కి తగిన గుణపాఠం చెప్పి ప్రభుత్వాన్ని గద్దె దించుతారని అన్నారు ఆలేరులో బిజెపి పార్టీ గెలవడం ఖాయమని తన నామినేషన్ రోజున 8 వేల మంది యువత స్వచ్ఛందంగా పాల్గొని తమ మద్దతు బిజెపి పార్టీకి తెలిపారని వారు ఒక్కొక్కరు పదిమంది చొప్పున ఓటు వేపిచ్చి పార్టీని గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు 20 సంవత్సరాల నుండి ఎస్సీ వర్గీకరణ సాధనకై ఎనలేని పోరాటాలు చేశారని వారి ఆశయాన్ని ప్రధానమంత్రి మోడీ సానుకూలంగా పరిశీలిస్తున్నారని తెలిపారు ఆలేరు నియోజకవర్గ ప్రజలు ఆదరించి బిజెపి పార్టీకి ఓటు వేసి తనను గెలిపిస్తే నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను తీరుస్తానని వారికి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం పార్టీ మండల అధ్యక్షుడు మరాటి బీరప్ప రావుల మల్లేష్ చెరిగే శ్రీనివాస్ పరమేశ్వర్ మచ్చ వివాకర్ రెడ్డి బుక్క చంద్రశేఖర్ గంగాపురం రమేష్ జక్కుల రామచంద్రు చేడ లింగయ్య మదన్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక సహాయం అందజేత



**ఆత్మకూర్(ఎం), నవంబర్ 13 (మనం న్యూస్):** రహీంఖాన్ పేట గ్రామానికి చెందిన తాళ్ల పెల్లి వెంకటమ్మ అకాల మరణం చెందినందుకు కే హెచ్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీ ఆర్ ఎస్ నేత కొప్పుల హరిదీప్ రెడ్డి వారి కుటుంబానికి సోమవారం పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో సుధా గాని లింగయ్య, మల్లెల పర్వతాలు, దుంప యాదగిరి, కర్రే ఐలయ్య, బండి నరేష్, దుంప పరశురాములు, గురుకు యాదగిరి, వల్లందాస్ మధు, తాళ్ల పెల్లి పరుశరాములు, తాళ్లపల్లి యాదయ్య, బూడిద మహేష్, కర్రె మల్లయ్య, గుండా సోమకోటయ్య, గుండా కోటిలింగం, పత్తేపురం మహేందర్, జోగు ఈశ్వర్, దుంప యాదయ్య, బూరుగు రంగయ్య తదితరులు వారి కుటుంబానికి అందజేశారు.

## ఓట్లు అడిగే హక్కు బిఆర్ఎస్ పార్టీకి లేదు



**గుండాల, నవంబర్, 13, మనం న్యూస్:** గుండాల, తెలంగాణ రాష్ట్ర ప్రజలను ఓట్లు అడిగే నైతిక హక్కు బి ఆర్ ఎస్ పార్టీ వారికి లేదని ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య అన్నారు ఆదివారం రోజున మండలంలోని అనంతరం సుద్దాల బ్రాహ్మణ పెల్లి రామవరం మాసాను పెల్లి మరిపడిగా గ్రామాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ పది సంవత్సరాల పరిపాలనలో సామాన్య ప్రజలకు ఎలాంటి సహకారం అందలేదని ఆలేరు నియోజకవర్గంలో ఏ ఒక్క గ్రామంలో డబుల్ బెడ్ రూములు నిర్మించలేకపోయారని దళిత బంధు బీసీ బందు ఊసే లేదని అన్నారు నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవని గ్రామాలలో రోడ్ల పరిస్థితి దయనీయంగా ఉందని అన్నారు బి ఆర్ ఎస్ పార్టీ ఎన్నికలలో ప్రజలకు కల్లబొల్లి మాటలతో అనేక హామీలు కురిపిస్తారని గతంలో చెప్పినవి ఏవి నెరవేర్చలేదని కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అధికారంలోకి రాగానే అమలు చేస్తామని ప్రజలు గమనించి కాంగ్రెస్ పార్టీని ఆదరించి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండం సంజీవరెడ్డి పార్టీ మండల అధ్యక్షుడు ఏలూరి రామ్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ లింగాల భిక్షం ఎంపీటీసీ కోరనే నరేష్ మాజీ ఎంపీపీ ధ్యాప కృష్ణారెడ్డి మాజీ జెడ్పిటిసి గోల్కొండ యాదగిరి నూనె ముంతల వెంకటేశ్వర్లు మండల కో ఆప్షన్ నెంబర్ ఎండి షర్ఫుద్దీన్ చిన్నం ప్రకాష్ అనపర్తి యాదగిరి రామచంద్రు తదితరులు పాల్గొన్నారు

## బొర్రాయపాలెంలోప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి


### - గ్రామ సర్పంచి ఇంటింటి ప్రచారం



**త్రిపురారం నవంబర్ 13మనం న్యూస్:** నోముల భగత్ కుమార్ కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలిలిత్రిపురారం మండలం బొర్రాయిపాలెంలి గ్రామపంచాయతీలో లిస్థానిక సర్పంచ్ కలకొండ వెంకటమ్మ - సైదయ్యలి మరియు బిఆర్ఎస్ పార్టీ మండల మాజీ ప్రధాన కార్యదర్శి రాయన బోయిన వెంకటేశ్వర్లు యాదవ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్ కుమార్ కి మద్దతుగా ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు అనంతరం రేపు జరగబోయే హాలియా పట్టణ కేంద్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు జన సమీకరణ కోసం ప్రతి ఇంటికి తిరిగితే భారీ సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లింగయ్య, గ్రామ యాదవ సంఘం అధ్యక్షులు పిచ్చయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు భిష్మా చారి, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు కొండేటి శ్రీనివాస్, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ శాంతి బాబు, సీనియర్ నాయకులు కత్తి భాస్కర్, కలకొండ అంజమ్మ - బ్రహ్మం, వార్డ్ మెంబర్లు గద్దల సైదయ్య, పులి రామేశ్వరి-రామయ్య, దానావత్ పద్మ- వెంకటేశ్వర్లు, మండల యువజన నాయకులు జానాపాటి మదు, అశ్విని కుమార్, దనావత్ మస్రయ, కొండా రమేష్, మొండికత్తి అశోక్, కలకొండ శ్రీనివాస్, రేద్య నాయక్,పెద్దబోయిన రవి మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బి-ఫారం అంటే తెలుసా......

**నల్గొండ నవంబర్ 13 (మనం న్యూస్):** దేశంలో ఎన్నికలలో పోటీ చేయడానికి అనేక రకాల ఫారంలనుపూరించాల్సి ఉంటుంది. అందులో ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు సమర్పించే ఫా రము బి ఫారం అంటారు. ఈరోజు మనం బీఫారం ప్రాముఖ్యత గురించి తెలుసుకు ందాం... ఎన్నికల సంఘం గుర్తించిన పార్టీ టికెట్పై ఎన్నికల్లో పోటీ చేయాలను కుంటున్నా వారు తప్పనిసరిగా బీఫారంను సమర్పించాల్సి ఉంటుంది. ఏదైనా ఒక రాజకీయ పార్టీ ఒక అభ్యర్థికి టికెట్ ఇస్తే అభ్యర్థి మా పార్టీ తరపున పోటీ చేసే వ్యక్తి అని తెలుపుతూ అతని పేరును సూచిస్తూ ఆ పార్టీ అధ్యక్షుడు లేదా ఆ పార్టీ నిర్ణయించిన వ్యక్తి సంతకం చేసి ఇస్తారు. బి ఫారం అనేది నిర్దిష్ట అభ్యర్థిని ఒక రాజకీయ పార్టీ ద్వారా ఉంచబడిందని రుజువు చేస్తుంది. బీఫారం రిజర్వ్ చేయబడిన గుర్తుతో వచ్చే అన్ని ఇతర ప్రయోజనాలతో పాటు రాజకీయ పార్టీ యొక్క రిజర్వ్ చేయబడిన గుర్తును కేటాయించినట్లు నిర్ధారిస్తుంది. బి ఫారం లేని అభ్యర్థిని స్వతంత్రుడిగా పరిగణిస్తారు. అంటే అతడు ఏ పార్టీకి సంబంధించిన వ్యక్తి కాదు అన్నమాట.... ఈ ఫారం రాజకీయ పార్టీలు పెట్టిన అభ్యర్థుల పేర్లను కలిగి ఉన్న ఫారం బి పై సంతకం చేయడానికి అధికారం పొందిన వ్యక్తుల జాబితాను సూచిస్తుంది. ఈ ఫారం పై పార్టీ ముద్ర తో పాటు రాజకీయ పార్టీ అధ్యక్షుడు లేదా కార్యదర్శి సంతకం దీనిపై ఉంటుంది. ఈ ఫారంలో అధికృత వ్యక్తుల నమూనా సంతకాలు కూడా ఉండాలి.



## నాంపల్లి మండలాన్ని జిల్లా కేంద్రం చేయాలి

### - విజయ్ కుమార్ మునుగోడు నియోజకవర్గ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి



**మనం న్యూస్ నాంపల్లి:** పాత తాలూకా కేంద్రమైన నాంపల్లి మండలం జిల్లా కేంద్రం కావాలని మునుగోడు నియోజకవర్గం ఇండిపె ండెంట్ అభ్యర్థి విజయకుమార్ డిమాండ్ చేశారు స్వాతంత్రం వచ్చిన కానుంచి మునుగో డు నియోజకవర్గం అభివృద్ధి చెందకపోవడానికి రాజకీయ నాయకులు కారణమని అన్నారు. ఆధిపత్య వర్గాలు పాలించారు బడుగు బలహీన వర్గాలు ఈప్పటి వరకు ఎమ్మెల్యేలుగా ఎదగ పోవడం బాధాకరం అన్నారు . తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా మునుగోడు సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారు ప్రతి మండలానికి వందపడకల హాస్పిటల్ ప్రతి మండలంలో డిగ్రీ కాలేజ్ ప్రతి మండలానికి వెటర్నరీ హాస్పిటల్ వెటర్నరీ కాలేజ్ ఐటిఐ కాలేజ్ ప్రతి మండలానికి బస్సు డిపో ఏర్పాటు చేయకపోవడం మునుగోడు గోడు అర్థం చేసుకుని నాయకుడు లేకపాయె. పార్టీలు కొన్ని రాజకీయ నాయకులు లేకపాయే . ప్రపంచం మొత్తం తెలుసు ఫ్లోరేడు సమస్యతో బాధపడుతున్న మునుగోడు సాగునీరు కష్టాలు అలాగే ఉన్నాయి నీటి కోసం కోటి తిప్పలు సాగునీటి కోసం ప్రాజెక్టులు ఏర్పాటు చేసి 9 సంవత్సరాలైనా పూర్తి కాకపోవడం ఇక్కడి ప్రజల కన్నీటి బాధ తెలుస్తుంది ప్రతి గడపకు ప్రతి గడపకు మునుగోడు గోడు తీర్చవలసిన బాధ్యత గెలిచిన ప్రతి మునుగోడు ఎమ్మెల్యే కు ఉంటుంది. అవసరాల కోసం రాజకీయం చేసే నాయకులు తప్ప అభి వృద్ధి చేయాలని నాయకులు ఇప్పుడు లేరని అనిపిస్తుంది .ఇప్పటివరకు ఒక లెక్క, ఇప్పుడు ఒక లెక్క మునుగోడు అభివృద్ధి చేయడం నా లక్ష్యం ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తాను విద్య వైద్యం ఉచితంగా అందిస్తాం అన్నారు.

## మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా నూనె సురేష్ని గేలిపించండి



**మనం న్యూస్ నాంపల్లి:** విద్యార్థుల రాజకీయ పార్టీ మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి నూనె సురేష్ సోమవారం నాడు నాంపల్లి మండలంలో పర్యటించారు. ప్రజలతో కలిసి ప్రజా సమస్యలు గురించి , ప్రజలకు కావాల్సిన ఉచిత విద్య, వైద్యం గురించి వివరించటం జరిగింది. ఈ సందర్భంగా లిమునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థి నూనె సురేష్ మాట్లాడుతూలి..విద్యార్థుల రాజకీయ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వెంటనే రెండు లక్షల ఆరువై వేలు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు.రైతులకు ఎకరాకు నెలకు మూడు వేలు రూపాయలు ఇస్తామన్నారు. ఉచిత విద్య వైద్యం కల్పిస్తామన్నారు. మునుగోడు నియోజకవర్గం ప్రజలు నన్ను ఆశీర్వదించి ,బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు . మునుగోడు నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉండి అసెంబ్లీలో ప్రజా గోంతుకగా పని చేస్తానని వారు చెప్పారు.

## అన్నపూజ అలంకరణలోమహాదేవుడు



**భువనగిరి, నవంబర్ 13 (మనం న్యూస్):** భువనగిరి పట్టణంలోని శ్రీ పచ్చలకట్ట సోమేశ్వర ఆలయంలో సోమవారం నాడు స్వామివారికి మాస పూజను పురస్కరించుకొని అన్న పూజా అలంకరణ నిర్వహించడం జరిగింది. ఉదయాన్నే ఆ మహా దేవుని శివలింగానికి ఆలయ చైర్మన్ కాలేరు లక్ష్మణ్ ఆధ్వర్యంలో అభిషేకాలు నిర్వహించి అర్చనాధి కార్యక్రమాలు నిర్వహించారు. శివలింగాన్ని దద్దోజనంతో అన్న పూజ అలంకరణ గావించి పూలు, పండ్లు అలంకరించి నైవేద్యం సమర్పించడం జరిగింది. ప్రాచీనమైన ఎంతో విశిష్టత కలిగిన శివలింగాన్ని ప్రతిరోజు, సోమవారము అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుంటారు. అనంతరం ఆలయ చైర్మన్, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## బిఆర్ఎస్‌కు తెలంగాణ ముదిరాజ్ మహాసభ మద్దతు

**- ముదిరాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ గుండ్లపల్లి శ్రీను**



**కోదాడ,నవంబర్ 13 మనం న్యూస్:** తెలంగాణ ముదిరాజ్ మహాసభ బిఆర్ఎస్ పార్టీకి మద్దతు ప్రకటిస్తూ సోమవారం కోదాడ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కు మద్దతు ప్రకటిస్తున్నట్లు ముదిరాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ గుండ్లపల్లి శ్రీను అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజులంతా బిఆర్ఎస్ పార్టీకి మద్దతుగా ముందుకు పోవాలని ముదిరాజు సంఘాలకు ఆయన పిలుపునిచ్చారు.అంతేకాకుండా కోదాడ నియోజకవర్గంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బోల్లం మల్లయ్య యాదవ్ కు ముదిరాజులంతా ఏకతాటిపై మద్దతుగా ఉంటూ ఆయన గెలుపుకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గుండ్లపల్లి వెంకన్న ముదిరాజ్,తమ్మనబోయిన శంకర్ ముదిరాజ్,ధనుంజయ్ ముదిరాజ్,లింగం కృష్ణ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

## పార్టీ బలోపేతానికి కృషి చేస్తా...

**-బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బొల్లం సమక్షంలో పార్టీలో చేరిన జయరాజు**



**కోదాడ,నవంబర్ 13మనం న్యూస్:** అనంతగిరి మండలం వెంకటాపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని ఆ గ్రామ సీనియర్ నాయకులు బోలికొండ జయరాజు పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ సమక్షంలో ఆయనతో పాటు పలువురు నాయకులు పార్టీలోకి చేరారు... గత కొంతకాలంగా పార్టీకి నిరంతరం కృషి చేశానని, అదే స్ఫూర్తితో జరగబోయే శాసనసభ ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థి మల్లయ్య యాదవ్‌కు గ్రామం నుండి భారీ మెజార్టీ తీసుకువచ్చేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు జొన్నలగడ్డ శ్రీనివాసరావు, బిఆర్ఎస్ నాయకులు సోమపంగు నాగేశ్వరరావు, సూదుల రాములు, కొండపల్లి రవి ,కొండపల్లి పుల్లయ్య పాల్గొన్నారు.

## నల్గొండ జిల్లాలో ఎన్నికల వేళ అధికమైన

# జంపు జిలానీలు



**- ఏ నాయకుడు ఏ పార్టీలో ఉంటాడో తెలియని పరిస్థితి**

**- ఓటర్లను ప్రసన్న చేసుకునేందుకు నాయకుల ప్రయత్నాలు**

**- ఊరు వాడల్లో ఎన్నికల జోరు, కులాల వారీగా దావతులు**

**- ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ ప్రచారాలు**

**-నామినేషన్లు విత్ డ్రా చేసుకోమని ఇండిపెండెంట్ ఒత్తిడి**

**నల్గొండ నవంబర్ 13 (మనం ప్రతినిధి):** అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్ది జంపు జినాలీల సంఖ్య అధికమవుతుంది. ఈనెల మూడవ తేదీ నుండి పదవ తేదీ వరకు నామినేషన్ల పర్వం కొనసాగింది. నల్గొండ జిల్లాలో నల్గొండ,మునుగోడు, నకిరేకల్, మిర్యాలగూడ, నాగార్జునసాగర్, దేవరకొండ అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఈ నియోజకవర్గాల్లో పదవ తేదీన నామినేషన్ ఘట్టం ముగిసింది ఈనెల 13వ తేదీ వరకు నామినేషన్ల పరిశీలన,15 తేదీ వరకు నామినేషన్ల ఉపసంహారణ ఉన్నది. కొన్ని నియోజకవర్గాల్లో టికెట్లు రానివారు, అసమ్మతి నేతలు ఇండిపెండెంట్గా నామినేషన్లు దాఖలు చేశారు.

**అధికమైన జంపు జిలానీలు**

ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది జంపు జిలానిన సంఖ్య అధికమవుతూ వస్తున్నది. ఏ పార్టీ నాయకుడు ఏ పార్టీలో ఉన్నాడో లేడో తెలియని పరిస్థితి ఏర్పడింది. నల్గొండ నియోజకవర్గంలో మాత్రం కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్ లోకి బి ఆర్ ఎస్ నుండి కాంగ్రెస్ లోకి వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. బి ఆర్ఎస్ పార్టీకి చెందిన ఎనిమిది మంది కౌన్సిలర్లు బిఆర్ఎస్ పార్టీ నుండి ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరారు. తిప్పర్తి మండలానికి చెందిన జెడ్పిటిసి పాశం రామ్ రెడ్డి,

తిప్పర్తి ఎంపీపీ నాగులవంచ విజయలక్ష్మి తో పాటు తిప్పర్తి మండల కేంద్ర సర్పంచ్ రొట్టెల రమేష్ గౌడ్ ఇంకా అదే మండలానికి చెందినది మంది సర్పంచ్లు



కాంగ్రెస్ పార్టీలో చేరారు. నల్గొండ ఉన్న ఒకే ఒక మున్సిపల్ ఎంఐఎం కౌన్సిలర్ కొమ్ము శంకర్ బీఆర్ఎస్‌లో చేరారు. బిజెపికి కౌన్సిలర్ చెందిన గుర్రం ధనలక్ష్మి వెంకన్న కూడా బిఆర్ఎస్‌లో చేరారు. మునుగోడు నియోజకవర్గంలో కూడా రాజకీయం రసవత్తరంగా మారింది. మునుగోడు తాజా మాజీ ఎమ్మెల్యే కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి వైఖరి నచ్చాక చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు మునుగోడు జెడ్పిటిసి నారా బోయిన రవి ముదిరాజ్ దంపతులు. నాంపల్లి జెడ్పిటిసి ఏవీ రెడ్డి, నారాయణపురం ఎంపీపీ లతోపాటు ఇతర ఇతర కార్యకర్తలు కూడా బిఆర్ఎస్ పార్టీని వదిలి కాంగ్రెస్లో చేరారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన పాల్వాయి స్రవంతి ఇటీవల ఆ పార్టీకి రాజీనామా చేసి కేటీఆర్ సమక్షంలో బి.ఆర్.ఎస్ లో చేరారు. దేవరకొండ నియోజకవర్గంలో కూడా వలసలు అటు ఇటు కొనసాగుతూ ఉన్నాయి. టిడిపి పార్టీ నుండి వచ్చిన బిలియా నాయకుడా కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ లో చేరారు. దేవరకొండ మున్సిపల్ చైర్మన్ నరసింహ కూడా బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో కూడా గ్రామస్థాయి నాయకులు సర్పంచ్లు ఎంపీటీసీలు కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్లోకి, బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి వెళుతూ వస్తున్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో కూడా కూడా రాజకీయాలు రసవత్తరంగా మారాయి. కాంగ్రెస్ నుండి బిఎల్ఆర్ సిపిఎం నుండి జూలకంటి రంగారెడ్డి, టిఆర్ఎస్ నుండి నల్లబోతు భాస్కర్ రావుల పోటీ చేస్తున్నాడుగా మారాయి. నకిరేకల్ నియోజకవర్గంలో కూడా టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య వైఖరి నచ్చాక చాలామంది పార్టీని వీడుతున్నారు. చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి నకిరేకల్ ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు నాతో పాటు మరి కొంతమంది ఇటీవలే కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ విధంగా నల్గొండ జిల్లా రాజకీయాలు వేడెక్కినాయి.

**జోరుగా దావత్లు,,డబ్బులు పంపిణీ**

ఎన్నికలు సమీపిస్తూ ఉండడంతో పట్టణ కేంద్రాల్లో గ్రామాల్లో ఎన్నికల సందడి నెలకొని ఉన్నది. ప్రచారానికి గూడ రాజకీయ పార్టీలకు చాలామంది కావాల్సి వస్తున్నది. ప్రచారానికి వెళ్తే మహిళకు ఒకరోజు మూడు పూటలు భోజనం పెట్టి 300 రూపాయలు ఇస్తున్నారు. పురుషులు ఒకరోజు ప్రజరానికి వెళ్తే 500 రూపాయలు ఇచ్చి మూడు పూటల భోజనం పెడుతున్నారు. దీంతో చాలామంది తమ సొంత పనులు వదిలిపెట్టుకొని ప్రచారంలోనే జెండాలు పట్టుకొని తిరుగుతున్నారు. డప్పు కళాకారులు కూడా రాజకీయ పార్టీల ప్రచారంలో నివారణ అవుతూ తిరుగుతూ ఉన్నారు.

**కులాల వారిగా ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నాలు**

కులాలవారీగా ఓటాలను ప్రసన్నం చేసుకునేందుకు రాజకీయ పార్టీల అభ్యర్థులు అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. కులాల వారిగా ఓటర్ల లిస్టును తెప్పించుకొని వారిని ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. కుల నాయకుడిని పట్టుకొని విందులు వినోదాలు ఏర్పాటు చేస్తున్నారు. నల్గొండ నియోజకవర్గంలో చేరికలు అధికమవుతున్నాయి. కాంగ్రెసు టిఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి డబ్బులు ఇస్తున్నారని తెలియడంతో ఒక్కొక్క నాయకుడు 50 100 మందిని తీసుకుపోయి పార్టీలో జాయిన్ అవుతున్నారు. వీరితోపాటు ఆయా రంగాల్లో పనిచేస్తున్న కార్మికులను కార్మికులను ప్రత్యేకంగా ఆహ్వానించి దావతులు ఇస్తూ అనేక హామీలు గుప్పిస్తూ వారిని మజ్జిగ చేసుకుని పనిలో ప్రసన్నం చేసుకునే పనిలో నివాగ్నమై ఉన్నారు. ఓటుకు డబ్బులు కూడా ఇస్తామని తమ యొక్క ఓటు వేయించాలని ప్రాధాయపడుతున్నారు. ఇప్పటికే పోస్టల్ బ్యాలెట్ ఓట్లను కొనుగోలు చేసేందుకు అభ్యర్థులు భేరసారాలు మొదలుపెట్టారు.

## తల్లి గెలుపు కొరకు కుమార్తెలు గడప గడపకు ప్రచారం

**- సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిస్తాం: సర్పంచ్ నాయిని నర్సింహా రెడ్డి**

**ఆత్మకూర్(ఎం), నవంబర్ 13 (మనం న్యూస్) :** ఆలేరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గెలుపు కొరకు పల్లెర్ల గ్రామంలో గడప గడపకు కారు గుర్తుకు ఓట్లు వేసి భారీ మెజారిటీతో గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలని వారి కుమార్తెలు ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ మా అమ్మ ఆలేరు నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేసిందని, మరొక్క అవకాశం ఇవ్వండి తెలంగాణ రాష్టంలో మొదటి స్థానంలో ఆలేరును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తారని, గ్రామ ప్రజలు నమ్మకం ఉంచి భారీ మెజారిటీతో గెలిపిస్తారని ఆశిస్తున్నానని అన్నారు. సర్పంచ్ నాయిని నర్సింహా రెడ్డి మాట్లాడుతూ ముచ్చటగా మూడవసారి





ఆశీర్వాదిద్దామని, మరింత అభివృద్ధిలో ముందు ఉంటామని యువతకు ఉపాధి కల్పన రావాలి అంటే తెలంగాణ ప్రభుత్వం రావాలలని, ఆలేరు ఎమ్మెల్యే గా గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కావాలి అని తెలిపారు. అనంతరం గ్రామ యువ నాయకులు ఎడ్ల మధు హరికిషన్, శివ చరణ్ బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు అంబోజు ఉషమ్మ, గ్రామ శాఖ అధ్యక్షులు సామ నరేందర్ రెడ్డి, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు మేడి శ్రీనివాస్, మహిళా విభాగం అధ్యక్షులు దండు మంజుల, లోడి రాజేందర్ గౌడ్, పెసరికాయల నర్సిరెడ్డి, నోముల రాజు, మేడి రవీందర్, వస్తుపుల నరేష్, జన్నపాల శేఖర్, కొమ్ము రాజు, జినుకాల మల్లేష్, కొమ్ము సంతోష్, బండి మహేష్, యూత్ అధ్యక్షులు యాట మల్లిఖార్జున, విద్యార్థి విభాగం అధ్యక్షులు దండు శశికుమార్, జన్నపాల నరేష్, యూత్ నాయకులు మల్లేష్, మచ్చగిరి, ఉదేశ్, వేణు, అజ్జుభాయ్, దుర్గప్రసాద్, ఉదయ్ భాను తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికే పట్టం కట్టండి



- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

## బిఆర్ఎస్‌లో పలువురి చేరికలు...

**వలిగొండ, నవంబర్ 13 (మనం న్యూస్):** అభివృద్ధి కే పట్టం కట్టాలని భువనగిరి నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన వలిగొండ మండల కేంద్రానికి చెందిన పలువురు ఆ పార్టీ నాయకులు కళ్లెం మారయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధికి పాటుపడే వారికే ఎన్నికల్లో పట్టం కట్టాలని అభివృద్ధి నిరోధకులకు ఈ ఎన్నికల్లో తగిన విధంగా బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. మీ అందరి ఆదరాభిమానాలతో నన్ను రెండు సార్లు గెలిపించి అసెంబ్లీకి పంపారని మూడవసారి కూడా తనను ఆశీర్వదించి గెలిపించాలని ఆయన కోరారు. గత ప్రభుత్వ హయాంలో అమలు కానీ సంక్షేమ పథకాలు కెసిఆర్ ప్రభుత్వ హాయంలో జరిగాయని, ప్రతి పేదవాడికి కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలు అందాయని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పథకాలు కొనసాగాలంటే మరోసారి బి ఆర్ ఎస్ పార్టీకి ఓటు వేయాలని శేఖర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ ప్రజలు అందించిన ఆశీస్సులతో నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధిని చేపట్టడం జరిగిందని మరోసారి అవకాశం ఇస్తే మిగిలిపోయిన పనులన్నింటినీ పూర్తి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అదేవిధంగా ఏనాడు కూడా ప్రజా సంక్షేమం పట్టని ప్రతిపక్ష పార్టీల నాయకులు ఓట్ల కోసం మీ ముందుకు వస్తున్నారని అలాంటివారి మాయమాటల్లో పడి మోసపోవద్దని ఆయన అన్నారు. ప్రజా పాలన అందాలంటే అది కేవలం బి ఆర్ ఎస్ తోనే సాధ్యమని ప్రతి ఒక్కరూ మరోసారి ఆదరించి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. పార్టీలో చేరిన వారిలో కళ్లెం స్వామి, దశరథ, రమేష్, మహేందర్, రాజు, రాములు, యాదగిరి, ఆంజనేయులు, స్వామి, నరసింహ, లింగస్వామి, మరికొందరు మొత్తం 15 మంది పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు మార్కెట్ చైర్మన్ పైల రాజా వర్ధన్ రెడ్డి, జిల్లా నాయకులు మొగుళ్ళ శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ సురుకంటి వెంకట్ రెడ్డి, ఎంపీటీసీ పలుసం రమేష్, మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రత్నయ్య, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ పడమటి మమత నరేందర్ రెడ్డి, మండల మహిళా విభాగం అధ్యక్షురాలు మంజుల, నాయకులు చెరుకు శివయ్య గౌడ్, డేగల పాండరీ, ఎలిమినేటి జంగారెడ్డి, కొమురెల్లి సంజీవరెడ్డి, ఐటి పాముల సత్యనారాయణ, కొండూరు వెంకయ్య, గూడూరు శ్రీధర్ రెడ్డి, పోలేపాక బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీని వీడి బీఆర్ఎస్‌లోనికి 40 కుటుంబాలు చేరికలు



**త్రిపురారం, నవంబర్ 13మనం న్యూస్:** త్రిపురారం మండల కేంద్రం నుండి బీజేపీ పార్టీకి చెందిన 40కుటుంబాలు నేడు బీజేపీ పార్టీని వీడి లిబీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్ కుమార్, రాష్ట్ర మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవెల్లి విజేందర్ రెడ్డిలి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ లో చేరడం జరిగింది. పార్టీలో చేరిన వారు పొనుగోటి హరీష్, ఉద్దాడు రామకృష్ణ, మెరుగు మహేష్, రెమడాల రమేష్, వలపు దాస్, హుస్సేన్, మేకల విజయ్ కుమార్, బిట్టు మల్ల మహేష్, సంపత్, గణేష్, నాగరాజు, వెంకటేష్ వీరితో పాటు పలువురు చేరడం జరిగింది. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ ధూళిపాల రామచంద్రయ్య,మాజీ మార్కెట్ చైర్మన్ కామర్ల జానయ్య, స్థానిక సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,జిల్లా రైతుబంధు డైరెక్టర్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు అవిరెండ్ల సైదులు, గ్రామ పార్టీ అధ్యక్షులు జంగిలి శ్రీనివాస్, వార్డు నెంబర్లు చింతకాయల యాదయ్య, అరుణ్ రెడ్డి, అవిరెండ్ల అశోక్, BRS సీనియర్ నాయకులు కలకొండ వెంకటేశ్వర్లు, బైరం కృష్ణ అనుముల శ్యాంసుందర్ రెడ్డి, కోటి రెడ్డి,దానేలు, BRS నాయకులు సయ్యద్ శంకర్, అంజి, భాస్కర్, మదర్, నాగయ్య, దానేలు, ఆంజనేయులు, బతుకు నాగయ్య,సోమయ్య,గణేష్ పాల్గొన్నారు.

# కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లు పరిశీలన



**హాలియా నవంబర్ 13మనం న్యూస్:** హాలియా పట్టణంలో రేపు జరగబోయే సీఎం కేసీఆర్ గారి ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎంపీ బడుగు లింగయ్య యాదవ్, ఎన్నికల ఇన్చార్జ్ ఎమ్మెల్సీ కోటిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నోముల భగత్ కుమార్, జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవెల్లి విజేందర్రెడ్డి, రాష్ట్ర నాయకులు కట్టెబోయిన గురువయ్య యాదవ్, ఎంపీపీలు ఆంగోతు భగవాన్ నాయక్, ఆవుల పురుషోత్తం యాదవ్.. ఈ కార్యక్రమంలో మర్ల చంద్రారెడ్డి, రాష్ట్ర నాయకులు సాదం సంపత్ కుమార్,కర్ణ బ్రహ్మ రెడ్డి, గుండెబోయినా కోటేష్,వడ్డే సతీష్ రెడ్డి, సురభి రాంబాబు, అల్లి పెద్దిరాజు, రావుల లింగయ్య, గజ్జెల శ్రీనివాస్ రెడ్డి, నల్లగొండ సుధాకర్, మంద రఘు వీర్ భిన్ని,సర్పంచ్‌లు కుందారపు సైదులు, మేరెడ్డి వెంకట్ రెడ్డి,అబ్దుల్ హలీం, అంజాద్ ఖాన్, మాతంగి కాషయ్య, కలకొండ వెంకటేశ్వర్లు, జలీల్, గుంటుక మధుసుదన్‌రెడ్డి, కూన్‌రెడ్డి భాస్కర్‌రెడ్డి, ఆవుదొడ్డి రాహుల్, నడ్డి బాలరాజు,సలీం, జానీ, సైదా చారి, బండి రమేష్, పేర్ల సైదులు, మద్దిమడుగు మార్క్, హుస్సేన్, బెజవాడ కృష్ణ,తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# చేతివాటాన్ని ప్రదర్శిస్తున్న హెచ్.పి పెట్రోల్ బంక్



**నాగార్జునసాగర్ నవంబర్ 13 మనం న్యూస్:** పైలాన్ హెచ్ పి పెట్రోల్ బంకులో వర్కర్లు చేతివాటన్ని ప్రదర్శిస్తూ వినియోగదారులను మోసం చేస్తున్నారు. డాం ఎస్పీఎఫ్ ఆర్ ఐ భాస్కర్ రెడ్డి 650 రూపాయలకు పెట్రోల్ కొట్టమని కోరగా అందులో పనిచేసే ఇద్దరు ఒకరు సార్ తో మాట్లాడుతుండగా మరొకరు పెట్రోల్ ని కొట్టారు. బిల్ ఇవ్వమని కోరగా 652 రూపాయలకు బిల్ ఇచ్చారు బిల్ పై అనుమానం రావడంతో వర్కర్లను నిలదీయగా చూసుకోకుండా పాత రీడింగ్ పైన కొట్టామని చెప్పి తిరిగి మరల అదనంగా 200 రూపాయలకు పెట్రోల్ కొట్టారు. ఇదే తరహాలో తరచుగా పెట్రోల్ బంకులో వర్కర్లు మోసాలకు పాల్పడుతున్నారని పలువురు వినియోగదారులు తెలిపారు. పెట్రోల్ బంకులు పెట్రోల్ నాణ్యతపై కూడా పలువురు వినియోగదారులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తామని డ్యామ్ ఎస్ పి ఎఫ్ ఆర్ ఐ భాస్కర్ రెడ్డి తెలిపారు

# ఆర్థిక సహాయం అందజేత



**మర్రిగూడ, (నవంబర్ 13)మనం న్యూస్:** ఇటీవలే మృతి చెందిన శివన్న గూడ గ్రామానికి చెందిన మల్లం కళమ్మ, మారగోని నర్సమ్మ కుటుంబాలకు చిట్యాల యాదగిరి రెడ్డి పది వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిట్యాల సుభాష్ రెడ్డి, ఐతరాజు శ్రీను, కాలం శేఖర్ రెడ్డి, కుక్కల వెంకటేష్, కాటం నవీన్, ముడిమలాపు వెంకటేష్ రెడ్డి, సిరిపగడుపు ఆనంద్ రావు, కుంభం శ్రీనివాస్ రెడ్డి, ఐతరాజు గిరి, భూతం రవి, గుణిరెడ్డి నర్సిరెడ్డి, నాగబాండి మాదవులు, గుర్రం నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# పెద్దదేవుల పల్లి గ్రామం సర్పంచ్, 50 కుటుంబాలు కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లోకి చేరికలు



**త్రిపురారం నవంబర్ 12మనం న్యూస్:** పెద్దదేవుల పల్లి గ్రామం సర్పంచ్, 50 కుటుంబాలు కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ లోకి చేరికలులి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నోముల భగత్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీ లోనికి చేరిన వారు సర్పంచ్ ఠాకూర్ బాలరాని భాయ్ రాజారాంసింగ్,మత్య సహకార సంఘం అధ్యక్షులు సింగం ముత్తయ్య,విధ్యకమిటీ చైర్మన్ ఇరిగి భిక్షం, sc సెల్ అధ్యక్షుడు కొండా రమేష్,గడ్డం అచ్చిరెడ్డి,మాజీ వార్డ్ మెంబెర్ ఇరిగి శ్రీనివాస్ మరియు వీరితో పాటు 50 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీ లో చేరడం జరిగింది.

# కాంగ్రెస్‌లో చేరికలు



**మనం,నిడమనూరు:**ముప్పారం గ్రామానికి చెందిన పలు కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మర్రి శీను.. అన్యబో యిన భీమయ్య.. బదనపురి పేతురు.. తెలకపల్లి యాదయ్యలు.. టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి జై వీరు రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు జై వీరురెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.. ఈ కార్యక్రమంలో నిడమనూరు ఎక్స్ ఎంపీపీ.. అంకతి వెంకటరమణ.. పుప్పారం గ్రామ శాఖ అధ్యక్షుడు ఆలంపల్లి మైసయ్య.. చేపల చెరువు చైర్మన్ కోట్ల సైదయ్య... కాంగ్రెస్ నాయకులు మునగ చిన్న లింగయ్య యాదవ్.. దారం యాదగిరి పాల్గొన్నారు.

# మేకల వెంకట్ అయ్యప్ప, ఆంజనేయ స్వాములకి బియ్యం కూరగాయల పంపిణీ





**త్రిపురారం, నవంబర్13మనం న్యూస్:** త్రిపురారం మండలం దుగ్గేపల్లి గ్రామంలో మేకల శ్యాంసుందర్ (EX సర్పంచ్) జ్ఞాపకార్థం మన గ్రామంలో వారి కుమారుడు వెంకట్ “దీపావళి కానుక” గా, గ్రామంలో ఉన్నటువంటి అయ్యప్ప, ఆంజనేయ భక్తులకి సుమారుగా 25 మంది స్వాములకి 2 క్వింటాళ్ల “ సన్న బియ్యం , కూరగాయలు” ఇవ్వడం జరిగింది. ఇంకా గ్రామంలో ఏమైనా కనీస అవసరాలు కావాలంటే ఒక్క ఫోన్ 63056 92920 చేస్తే చాలు ఎలాంటి సాయం ఐనా చేయడానికి ముందు ఉంటానని అన్నారు.స్వాములు అందరూ వారినీ,వారి కుటుబసభ్యులను ఆశీర్వదించారు.

## కెసిఆర్ బహిరంగ సభను జయప్రదం చేయండి

### – ఐదో వార్డ్ కౌన్సిలర్ రమేష్



**నాగార్జునసాగర్ నవంబర్ 13 మనం న్యూస్** నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలోని భారతీయ రాష్ట్ర సమితి గెలుపే లక్ష్యంగా ఏర్పాటు చేయుచున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఐదవ వార్డ్ కౌన్సిలర్ హిరేఖార్ రమేష్ జి తెలిపారు . భారీ బహిరంగ సభ దేవరకొండ రోడ్డు లో ఉన్నటువంటి అనుమల ఐటిఐ కాలేజ్ దగ్గర భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశామని భారతీయ రాష్ట్ర సమితి కార్యకర్తలు మధ్యాహ్నం రెండు గంటల సమయంలో జరగబోయే కేసీఆర్ బహిరంగ సభ విజయవంతం చేయుటకు టిఆర్ఎస్ శ్రేణులు సిద్ధమై బయల్దేరాలని తెలిపారు.

## ఆర్థిక సహాయం అందించిన సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి



**త్రిపురారం, నవంబర్ 13మనం న్యూస్:** త్రిపురారం మండల కేంద్రంలో పడిశాల శీను ఇల్లు షార్ట్ సర్క్యూట్ కాలిపోయింది. వారికి ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన స్థానిక సర్పంచ్ అనుములు శ్రీనివాస్ రెడ్డి, 8వ" వార్డు కు చెందిన మేకల చందన ఆరోగ్యం బాగోలేదని హాస్పిటల్ లో ఉన్నదని తెలుసుకోని ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందించిన స్థానిక సర్పంచ్ అనుముల శ్రీనివాసరెడ్డి వారితోపాటు బి ఆర్ ఎస్ నాయకులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో 40 కుటుంబాలు చేరికలు



**త్రిపురారం, నవంబర్ 13మనం న్యూస్:** మండలం కాంగ్రెస్ పార్టీలో 40 కుటుంబాలు చేరికలు నడిమితండ , లక్పతితండ, సత్యంపాడు, వాసూరం తండ గ్రామాల నుంచి దనావత్ హరియానాయక్ గారు తన కార్యకర్తల 40 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి నాగార్జున సాగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గౌరవ శ్రీ జయవీర్ కుందూరు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య నాయకులు, ఎంపీపీ పాండమ్మ & శ్రీనివాసరెడ్డి, జడ్పిటిసి భారతి & భాస్కర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముడి ముళ్ళ బుచ్చిరెడ్డి, అనంతరెడ్డి మండల, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోచంపల్లి బ్యాంకు భీమా చెక్కు అందజేత



**పోచంపల్లి:** ఇటీవల ప్రమాదవ శాత్తు రోడ్డు ప్రమాదం లో మరణించిన మాసిన సత్యం రెడ్డి కి పోచంపల్లి కో ఆపరేటివ్ బ్యాంకు హలియా నందు భీమా సౌకర్యం కలిగి ఉన్నందున ఒక లక్ష రూపాయల చెక్కు రావడం జరిగింది సదరు చెక్కును సోమవారం హలియా శాఖ నందు వారి కుటుంబ సభ్యులకు జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి చేతుల మీదుగా అందజేయడం జరిగింది.అనంతరం బ్రాంచ్ మేనేజర్ గంజి కుంట్ల యాదగిరిమాట్లాడుతు బ్యాంకు యొక్క అన్ని సేవలను ప్రజలు వినియోగించుకోవాలని ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతాలు కలిగి ఉండాలని తద్వారా ఇలాంటి పరిణామాలు జరిగినప్పుడు వచ్చే ప్రతిఫలం భవిష్యత్తు తరాలకుఉపయోగపడుతుందని ఆయన అన్నారు. బ్యాంకు ఖాతాదారులు రమణ రాజు,నాగిరెడ్డి, మరియు బ్యాంకు సిబ్బందిఅకౌంటెంట్ సతీష్, మోహనా చారి,వెంకన్న,కోటయ్య, షాహన్, సైదులు,బాలు, బ్యాంకు ఆడిటర్ జంగయ్య పాల్గొన్నారు

# ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోకండి...

### – పనిచేసే ప్రభుత్వానికే పట్టం కట్టండి...

### – ఎన్నికల ప్రచార సభలలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి...

**వలిగొండ, నవంబర్ 13 (మనం న్యూస్):** ప్రతిపక్షాలు మాటలు నమ్మి మోసపోకుండా ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వానికి పట్టం కట్టాలని భువనగిరి ఎమ్మెల్యే బి ఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం వలిగొండ మండలంలోని లోతుకుంట నర్సాయగూడెం, ఆరూర్, గురునాథ్ పల్లి, వెంకటాపురం, వేముల కొండ, చిత్తాపురం, గోపరాజుపల్లి, ముద్దాపురం గ్రామాలలో శేఖర్‌రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో గ్రామాలలో సదుపాయాలు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడేవారని బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే గ్రామాలు అభివృద్ధి చెందాయని ఆయన తెలిపారు. గ్రామ గ్రామాన సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు నిర్మాణం చేపట్టింది కూడా తమ ప్రభుత్వ ఆయంలోనేనని ఆయన గుర్తు చేశారు. అంతేగాక



ప్రతి గ్రామంలో స్మశాన వాటికను నిర్మించిన ఘనత కూడా బి ఆర్ ఎస్ ప్రభుత్వానికి దక్కిందని ఆయన అన్నారు. అదేవిధంగా గత ప్రభుత్వాల హాయంలో గ్రామాలలో వీధుల వెంట ఎక్కడికక్కడ చెత్తాచెదారం పేరుకుపోయేదని కానీ నేడు తమ ప్రభుత్వం ప్రతి గ్రామపంచాయతీకి ప్రభుత్వం ద్వారా ట్రాక్టర్లు కొనుగోలు చేసి గ్రామపంచాయతీల ద్వారా రోడ్లను పరిశుభ్రంగా ఉంచుతూ ఎప్పటికప్పుడు చెత్తను తీసుకెళ్లడం జరుగుతుందని కూడా ఆయన వివరించారు. అంతేగాక ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలను అందించిన గొప్ప వ్యక్తి అని ఆయన అన్నారు. గతంలో ఎవరు ఏ ప్రభుత్వాలు ఇవ్వని విధంగా వృద్ధులు, వితంతువులకు పెన్షన్లు, ఎదిగిన ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి పథకం ఇంకా దళిత బంధు రైతుబంధు, ప్రమాద బీమా అనేక పథకాలను అందిస్తున్నది కూడా తమ ప్రభుత్వమేనని శేఖర్ రెడ్డి ప్రజలకు వివరించారు. ఎన్నికలు సమీపించగానే ఏనాడు కూడా ప్రజల గురించి పట్టించుకోని నాయకులు మీ ముందుకు వస్తున్నారని అలాంటి వారి మాటలను నమ్మి ఎట్టి పరిస్థితుల్లో మోసపోవద్దని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్న బి ఆర్ ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓట్లేసి గెలిపించాలని ఆయన కోరారు. ఇప్పటికి తనకు రెండుసార్లు అవకాశం ఇచ్చారని మూడవసారి కూడా తనను ఆశీర్వదించి ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు మార్కెట్ చైర్మన్ పైల రాజా వర్ధన్ రెడ్డి, జిల్లా నాయకులు మొగుళ్ళ శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మల వెంకటరెడ్డి, వలిగొండ, ఆరూర్ గ్రామాల సింగిల్ విండో చైర్మన్లు సురుకంటి వెంకట్ రెడ్డి, చిట్టెడి వెంకట్రాంరెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ పడమటి మమత నరేందర్ రెడ్డి, వలిగొండ ఎంపీటీసీ పలుసం రమేష్, ముద్దాపురం ఎంపిటిసి సామ రామ్ రెడ్డి, నాయకులు చిట్టెడి జనార్దన్ రెడ్డి, ముద్దసాని కిరణ్ రెడ్డి, చెరుకు శివ గౌడ్, మాద శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి వలసలు

### – అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో 100 మంది చేరిక...

**వలిగొండ, నవంబర్ 13 (మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీలోకి వలసల జోరు కొనసాగుతుంది. జిట్టా బాలకృష్ణ రెడ్డి ముఖ్య అనుచరుడు ఎంఎ రఫ్ ఆధ్వర్యంలో మండలంలోని గోకారం, అరూర్ గ్రామాల నుండి దాదాపు 100 మంది వరకు భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ చేరారు. సమద్, ఎంఎ హకీమ్, జాకీర్, షాహిద్, జాంగిర్, సోలిపురం మల్లారెడ్డి, కట్ట విష్ణు, సోలిపురం చంద్రశేఖర్ రెడ్డి, సోలిపురం ఇంద్రశేఖర్ రెడ్డి, నోముల మోహన్ రెడ్డి, బోయపల్లి లింగారెడ్డి, గుండు ముత్తయ్య, దమ్మయ్య, యాదయ్య, అంజయ్య, నారి అశోక్, జంగయ్య, బాలరాజ్, మారేపల్లి నరసింహచార్యులు, ఆరూర్ గ్రామం నుండి మహమ్మద్ జావిద్, మహమ్మద్ తాహిర్, అబ్దుల్లా, అబ్బాస్, దస్తగిరి, సుల్తాన్ షరీఫ్, ఖాజా మొయినుద్దీన్, జమాల్ చాంద్ పాషా తదితరులు మొత్తం వందమంది వరకు వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ



సందర్భంగా అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ త్వరలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ప్రతి ఒక్కరు ఐక్యతగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. తన గెలుపు కోసం వివిధ పార్టీలకు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరినందుకు ప్రతి ఒక్కరికి ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్కు పూర్తిస్థాయిలో అనుకూల పవనాలు ఉన్నాయని ఇక మాయమాటలు చెప్పే కేసిఆర్ ను ఎవరు నమ్మరని రాష్ట్రంలో మెజార్టీ స్థానాలను గెలుచుకొని కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టనుందని అనిల్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. అదేవిధంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అనిల్ కుమార్ రెడ్డి గెలుపు కోసం తామందరం కలిసికట్టుగా పనిచేస్తామని, గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్ రాజు, నాయకులు పబ్బు ఉపేందర్ బోస్, పాలకూర వెంకటేశం, గుండు దానయ్య, బోళ్ల శ్రీనివాస్, కంకల కిష్టయ్య, తుమ్మల యుగంధర్ రెడ్డి, కొమురయ్య, పలుసం సతీష్, ముడుపు అంజిరెడ్డి, కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి, గరిసె రవి, గంగాపురం సతీష్, కాసుల వెంకన్న, బత్తిని లింగయ్య, కొండూరు సాయి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని పులిగిల్లకు చెందిన వార్డ్ మెంబర్ చిన్న రాజు యూత్ అధ్యక్షులు సతీష్ ల ఆధ్వర్యంలో 50 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదేవిధంగా వేములకొండ నుండి 20 మంది ఆరూరు నుండి పదిమంది, వలిగొండ పట్టణంలో 40 మంది, పోచంపల్లి మండలం జిబ్లక్ పల్లి గ్రామం నుండి 50 మంది కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో ఆయన నివాసం వద్ద కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరికీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## ప్రజలు ఆశీర్వదించి కమలం పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపించాలి

### –బిజెపి నల్గొండ అసెంబ్లీ అభ్యర్థి మాదగాని శ్రీనివాస్ గౌడ్

**నల్గొండ నవంబర్ 13( మనం న్యూస్)** ప్రజలంతా ఆశీర్వదించి కమలం పువ్వు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని నల్గొండ బిజెపి అసెంబ్లీ అభ్యర్థి మాదగాని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం కనగల్ మండలం ఎస్.లింగోటంలో ఇంటింటా ప్రచారం నిర్వహించి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాదగాని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని, మోడీ నాయకత్వంలో దేశ వ్యాప్తంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అగ్రగామిగా నిలిపారన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం కెసిఆర్ కుటుంబం పాలైందని, లక్షల కోట్ల అవినీతి సొమ్మును అక్రమంగా సంపాదించారని ఆరోపించారు. బీజేపీ సర్కార్ వచ్చిన వెంటనే కెసిఆర్ కుటుంబ అక్రమ సంపాదనను బయట కు తీసి జైలుకు పంపేందుకు వెనకడేది లేదన్నారు. గడపగడపకు బిజెపి కార్యక్రమం ద్వారా నల్గొండ మున్సిపాలిటీ తో పాటు నల్గొండ, తిప్పర్తి, కనగల్ మండలాల్లోని గ్రామాలలో ప్రజలు బిజెపిని ఆదరిస్తున్నారన్నారు. 20 ఏళ్ళు నల్గొండ ఎమ్మెల్యేగా పనిచేసిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి, గత ఐదేళ్లుగా ఎమ్మెల్యేగా ఉన్న కంచర్ల భూపాల్ రెడ్డి నల్గొండ నియోజకవర్గాన్ని ఏమాత్రం అభివృద్ధి చేయలేదని ఆరోపించారు. గత పదేళ్లుగా ఉద్యోగాలకు నోటిఫికేషన్ లేక ఆందోళన చెందుతున్నారని, లక్షలు ఖర్చు చేసి గ్రూప్స్ కోసం శిక్షణ తీసుకుంటే పరీక్షలు సక్రమంగా నిర్వహించకుండా రెండు సార్లు గ్రూప్స్ను రద్దు చేసి దుర్మార్గ ప్రభుత్వం



బీఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. నీళ్లు నిధులు నియామకాలలో తెలంగాణకు కెసిఆర్ కుటుంబం తీరని అన్యాయం చేస్తుందని, ప్రజలంతా ఆలోచన చేసి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నల్గొండలో నామినేషన్ వేసిన సందర్భంగా ప్రజలు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చారని తన గెలుపు ఖాయమైందన్నారు. ఆయన వెంట బిజెపి నాయకులు, గ్రామ బూత్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో స్థానిక ఉద్యోగాలు..!

## -నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి పనులు చేసనం..!
## - బీఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కరరావు..!



**మిర్యాలగూడ నవంబర్ 13 (మనం న్యూస్):** నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద నిర్మాణంలో ఉన్న యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లో స్థానిక యువతకే ఉద్యోగాలు వచ్చేలా కృషి చేస్తామని బీఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కరరావు అన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంలో పుట్టల గడ్డ, తూర్పు తండా, పడమటి తండా, తిమ్మాపురం, గాంధీనగర్ ఇతర గ్రామాల్లో పర్యటించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. దేశంలోనే అతి పెద్ద విద్యుత్ ప్రాజెక్టయిన ఇక్కడి థర్మల్ ప్లాంట్ లో భూములను కోల్పోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం చెల్లించడంతో పాటు హక్కు పత్రాలను అందజేసిందన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా సీసీ, బీటీ రోడ్ల నిర్మాణంతో పాటు అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలను వర్తింప చేసినట్లు తెలిపారు. అదేవిధంగా మాజీ కౌన్సిలర్ అంజన్ రాజు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ లో చేరిన వారిని పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ యువనేత నల్లమోతు సిద్ధార్థ ఆధ్వర్యంలో పలువురు బీఆర్ఎస్ లో చేరారు. సందర్భంగా వారు మాట్లాడారు. ఎన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్న బీఆర్ఎస్ పార్టీకి హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, డీసీఎంఎస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, సైదిరెడ్డి, స్థానిక లీడర్లు ఉన్నారు.

# ప్రజలు కాంగ్రెస్ కావాలి - కాంగ్రెస్ రావాలని కోరుకుంటున్నారు:వేముల వీరేశం



**చిట్యాల,నవంబర్ 13(మనం న్యూస్ ):** ప్రజలు కాంగ్రెస్ కావాలి కాంగ్రెస్ రావాలని కోరుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలో వివిధ పార్టీలకు చెందిన నాయకుల చేరిక కార్యక్రమంలో పాల్గొన్న వేముల వీరేశం మాట్లాడుతూ కచ్చితంగా కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు. సామాన్యుల జీవితాలు మారాలంటే కాంగ్రెస్ గెలవాలని యావత్ దేశం కోరుకుంటుందని అన్నారు. తెలంగాణ కోసం చేసిన పోరాటాన్ని చూసి సోనియా గాంధీ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారని అందుకు కృతజ్ఞతగా యావత్ తెలంగాణ ప్రజలు అందరు కాంగ్రెస్ పార్టీ నీ గెలిపించి ఋణం తీర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆరు గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. అనంతరం గోరక్ష జిల్లా కమిటీ అధ్యక్షులు కుక్కల దిలీప్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీలకు చెందిన 100 మంది నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మాజీ ఎమ్మెల్యే వేముల కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి,కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి పోకల దేవదాసు, మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకటేశం, కౌన్సిలర్లు రేముడాల లింగస్వామి, కోనేటి కృష్ణ, జంపాల వెంకన్న, శేపూరి యాదయ్య, మాజీ ఎంపిటిసి ఎద్దుల పూరీ కృష్ణ,బట్టు ఐలేష్, ఏర్పుల పరమేష్,ఇబ్రహీం, జిట్టా చంద్రకాంత్, కొసనం అశోక్, కుక్కల మోహన్, కళ్లెం నరసింహ, జిట్ట బిక్షం, జిట్టా చిన్నస్వామి, పాల శివ, దేశ పాక రాజేష్, పలు గ్రామ శాఖ అధ్యక్షులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మీటర్ కావాలంటే లంచం ఇవ్వాల్సిందే



**మనం న్యూస్ నాంపల్లి:** మీటర్ కావాలంటే లంచం.. విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలంటే లంచం.. విచిత్రం ఏంటంటే ప్రతి పనికీ ప్రత్యేకంగా ఓ రేటు, రేటు మించి అడిగితేనే అవినీతికి పాల్పడినట్లుగా భావిస్తుండడం, నాంపల్లి మండలంలో విద్యుత్ అధికారుల తీరు మారడంలేదు కొత్త కనెక్షన్ల జారీ, బిల్లులో పేరు మార్పు, ప్యానల్ బోర్డుకు ఎస్టిమేషన్, ట్రాన్స్ ఫార్మర్ల కేటాయింపు, లైన్ షిఫ్టింగ్.. ఇలా ప్రతి పనికీ ఓ రేట్ ఫిక్స్ చేసి.. అడిగింది ఇస్తేనే కానీ ఫైల్ ముందుకు కదలని పరిస్థితులు విద్యుత్ శాఖలో సర్వ సాధారణమైపోయాయి నాంపల్లి గ్రామంలోని పెరికేటి అంజయ్య విద్యుత్ కనెక్షన్ కొరకు నెలల తరబడి చెప్పులు అరిగేలా విద్యుత్ కార్యాలయం చుట్టూ తిరిగిన తర్వాత చివరికి ఒక విద్యుత్ మీటర్ చేతిలో పెట్టి ఇక తమ పని అయిపోయింది అన్నట్లుగా చేతులు దులిపేసుకున్న విద్యుత్ అధికారులు, నిబంధనల ప్రకారం కొత్త విద్యుత్ కనెక్షన్ కొరకు దరఖాస్తు రాగానే మీటర్ జారీ చేసిన వెంటనే అధికారులే వెళ్లి మీటర్ బిగించి రావాలి కానీ ఇక్కడ మాత్రం అలా జరగలేదు మీటర్ ఇచ్చి నాలుగు నెలలు గడుస్తున్న ఇప్పటికీ కనెక్షన్ బిగించకపోవడంతో నాలుగు నెలలుగా అధికారుల చుట్టూ తిరుగుతున్న ఏ ఒక్కరు పట్టించుకున్న పాపాన పోలేదంటేనే అర్థం అవుతుంది విద్యుత్ శాఖలో ఏ స్థాయిలో అవినీతి ఉందో అర్థం చేసుకోవచ్చు ఇప్పటికైనా అధికారులు స్పందిస్తారో లేదో వేచి చూడాలి

# రాష్ట్రంలో వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే

## -భువనగిరిలో గెలిచేది శేఖర్ రెడ్డినే...
## -కాంగ్రెస్ పార్టీ నీటి బుడగ లాంటిది...
## - బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్ రెడ్డి



**వలిగొండ, నవంబర్ 13 (మనం న్యూస్):** రాష్ట్రంలో రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వ మేనని, భువనగిరి ఎమ్మెల్యేగా గెలిచేది ఫైళ్ల శేఖర్ రెడ్డి అని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తొమ్మిదిన్నర సంవత్సరాలలో ఎంతో మార్పు అభివృద్ధి జరిగిందని సీఎం కేసీఆర్ రాష్ట్ర పరిస్థితులపై పూర్తి అవగాహన ఉన్న వ్యక్తి అని, తెలంగాణ రాష్ట్రం ఎన్నో పథకాలలో దేశంలోనే మొట్టమొదటి స్థానంలో ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మీద ప్రజలకు నమ్మకం పోయిందని, కాంగ్రెస్ పార్టీ నీటి బుడగ లాంటిదని, కాంగ్రెస్ పార్టీ మాటలు కల్లబొల్లి మాటలని ప్రజలు నమ్మి మోసపోవద్దని అన్నారు. తెలంగాణలో రాబోయే ఐదు సంవత్సరాలలో మరింత అభివృద్ధి జరుగుతుందని గతంలో కంటే రైతుల పరిస్థితి ఎన్నో రేట్లు మెరుగు పడిందని అన్నారు. భువనగిరి ఎమ్మెల్యే శేఖర్ రెడ్డిని విమర్శించే స్థాయి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అనిల్ కుమార్ రెడ్డికి లేదని నీవు ఒక అపరిచితుడువని చిత్తశుద్ధి లేని వ్యక్తి అని అన్నారు. పైల శేఖర్ రెడ్డి 25 వేల మెజార్టీతో గెలుపు సాధిస్తారని, శేఖర్‌రెడ్డిని గెలిపించుకుంటా మని అన్నారు. ఈ సమావేశంలో బి ఆర్ఎస్ జిల్లా నాయకులు గోదా శ్రీనివాస్, వలిగొండ ఎంపీటీసీ పలుసం రమేష్, మండల ప్రధాన కార్యదర్శి ఐటి పాముల రవీంద్ర, నాయకులు ఐటి పాముల సత్యనారాయణ, గంగాధరి రాములు, కళ్లెం మారయ్య, గూడూరు శేఖర్ రెడ్డి, కొమరెల్లి ప్రదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీర్ల ఐలయ్యకు టిడిపి మద్దతు



**ఆత్మకూరు(ఎం), నవంబర్ 13 (మనం న్యూస్) :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు జ్యుడీషియల్ కస్టడీలో ఉండడానికి కారణమైనటు వంటి ప్రత్యక్ష పరోక్షంగా ప్రమేయం ఉన్నటువంటి పార్టీలకు బుద్ధి చెప్పాలని ఉద్దేశంతో ఆలేరు నియోజకవర్గంలో ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శుల నిర్ణయం మేరకు ఆలేరు అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయినటువంటి బిర్లా ఐలయ్య కు బేశరత్తుగా సోమవారం మద్దతు తెలియజేయడం జరిగింది.

# వనిపాకల గ్రామంలో మహిళ అనుమానాస్పద మృతి



**చిట్యాల, నవంబర్ 13(మనం న్యూస్ ):** చిట్యాల మండలం వణిపాకల గ్రామం చిట్యాల మండలానికి చెందిన 55 సం,, ల వెలిజాల రమణ అనే మహిళా తన భర్త భాస్కర్ అనారోగ్యం తో చనిపోవటం తో గత 15 సం లు గా ఒక్కతే తన ఇంటి లో నివసిస్తుంది. ఇందులో భాగంగా సోమవారం అనగా తేదీ 13.11.2023 రోజున సాయంత్రం అయిన కూడా రమణ ఇంట్లో నుండి బయటికి రాకపోవటంతో ఇంటి పక్క వారు ఏమైంది బయటికి రాలేదు అని తలుపు తెరిచి చూడగా రమణ చనిపోయి మంచం మీద పడి ఉన్నది. మృతురాలికి ఒక కొడుకు ఒక కుతూరు ఉన్నారు. కొడుకు వెలిజలా భార్గవ్ దరఖాస్తు మేరకు అనుమానస్పద మృతి కింద కేసు రిజిస్టర్ చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చిట్యాల ఇరుగు రవి తెలిపారు.

# కెసిఆర్ సభ విజయవంతం చేయాలి



**త్రిపురారం నవంబర్ 13మనం న్యూస్:** కెసిఆర్ సభ విజయవంతం చేయాలని ట్రైకర్ చైర్మన్ రాంచందర్ నాయక్ పిలుపునిచ్చారు. త్రిపురారం మండలం కేంద్రంలో రేపు 14 మంగళ వారం హలియ నందు జరుగు ముఖ్యమంత్రి కెసిఆర్ సభను విజయవంతం చేయాలని త్రిపురారం మండల కేంద్రంలో మాట్లాడుతున్న ట్రై కార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్, పాల్గొన్నవారు నిడమనూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మార్ల చంద్రారెడ్డి, మండల నాయకులు నరేందర్, కలకొండ వెంకటేశ్వర్లు, కామర్ల జానయ్య, స్థానిక సర్పంచి అనుముల శ్రీనివాసరెడ్డి, దస్తగిరి,జంగిలి శ్రీనివాస్, శ్రావణ్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# కంతమహేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి



**వలిగొండ, నవంబర్ 13 (మనం న్యూస్):** వలిగొండ మండలం మొగిలి పాక గ్రామంలో సోమవారం శ్రీ కంతమహేశ్వర స్వామి వారిని భువనగిరి ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి సోమవారం దర్శించుకున్నారు. గ్రామంలో నిర్వహించిన బోనాల సందర్భంగా ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొని దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముద్దసాని కిరణ్ రెడ్డి, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్, గ్రామ శాఖ అధ్యక్షుడు బిక్షపతి, మాజీ ఎంపీటీసీ శ్రీలత రమేష్, పబ్బు నరసింహ, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారం నిర్వహించిన కౌన్సిలర్ బెల్లి సత్తయ్య



**చిట్యాల, నవంబర్ 13(మనం న్యూస్ ):** చిట్యాల మున్సిపాలిటీలో కౌన్సిలర్ బెల్లి సత్తయ్య ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి చిరుమర్తి లింగయ్యను అధిక మెజార్టీతో గెలిపించాలని వార్డ్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యమని, అభివృద్ధిలో మరింత ముందుకెళ్లాలంటే బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని, అనేక సంక్షేమ పథకాలను కెసిఆర్ ప్రవేశపెట్టి అమలు చేస్తున్నాడని బెల్లి సత్తయ్య ఇంటింటి ప్రచారంలో వివరిస్తూ వార్డ్ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పైళ్ల శేఖర్ రెడ్డి కారు గుర్తుకు ఓట్లు వేసి గెలిపించండి

**భువనగిరి, నవంబర్ 13 (మనం న్యూస్):** భువనగిరి పట్టణంలోని పలు వార్డుల్లో భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని మైనారిటీ నాయకుల సోమవారం ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మైనారిటీ నాయకులు మాట్లాడుతూ గత రెండు పర్యాయాలు భువనగిరి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే గా గెలుపొందిన పైళ్ల శేఖర్ రెడ్డి నియోజకవర్గన్ని ఎంతో అభివృద్ధి చేసారని అన్నారు. ముఖ్యంగా మైనారిటీ లకు మూడున్నర ఎకరాలలో ఈద్గా కొరకు స్థలం కేటాయించడం జరిగిందని మరియు ముస్లిం మైనారిటీ లకు కమెటీ హాల్



కేటాయించడం జరిగిందని అన్నారు. అలాగే నియోజకవర్గం లోని అన్ని మసీదులలో ఉండే ఇమామ్ మౌజన్ లకు క్రమం తప్పకుండ గౌరవ వేతనం ఇప్పించారని అన్నారు. మైనారిటీ లను అన్ని విధాలుగా ఆదుకున్న పైళ్ల శేఖర్ రెడ్డి కారు గుర్తుకు ఓట్లు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని ముస్లిం మైనారిటీ లకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మైనారిటీ అధ్యక్షులు ఎండీ కాజమ్ అహ్మద్ 30వ వార్డు కౌన్సిలర్ ఖాజా అజీమోద్దీన్ మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ సయ్యద్, అఫ్జల్ నిక్హత్ ఇక్బాల్, నాయకులు ఎండీ నయీమ్, ఎండీ మజహర్, బబ్లు, ఎండీ ముజీబ్, ఎండీ అమీర్ అలీ, ఎండీ రహీం, ఎండీ రహేమాన్, ఎండీ జలీల్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారం



**ఆత్మకూరు(ఎం), నవంబర్ 13 (మనం న్యూస్):** ఆత్మకూరు మండల కేంద్రంలో రామ్ నగర్ కాలనీలో సోమవారం కెసిఆర్ చేస్తున్న సంక్షేమ వ్ ద్ః కాలనం వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి ఆలేరు నియోజకవర్గ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కోరే వెంకన్న, స్థానిక ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు యాస ఇంద్రారెడ్డి, గడ్డం దశరథ గౌడ్, బిసు ధనలక్ష్మి, ప్రతి కంఠం శంతన్ రాజు, సోలిపురం అరుణ, ఎండి అజీముద్దీన్, నాతిరాజు, తవిటి పద్మ, తవిటి లక్ష్మి, పొన్నగాని జయశ్రీ, జహంగీర్ గౌడ్, తిరుమల్ రెడ్డి, పాశం శేఖర్, ఆశం ప్రభాకర్, ప్రశాంత్, అశోక్, విశాల్, మహేందర్ రెడ్డి, రాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాల పట్టణంలో నేడు కేటీఆర్ రోడ్ షో



**చిట్యాల, నవంబర్చి 13(మనం న్యూస్):** చిట్యాలలో మంగళవారం జరగబోయే కేటీఆర్ రోడ్ షోకి స్థల పరిశీలన చేయడానికి విచ్చేసిన మన నకిరేకల్ శాసనసభ్యుడు చిరుమర్తి లింగయ్య . వారు మాట్లాడుతూ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి, ప్రస్తుత కౌన్సిలర్ శేపురి రవీందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆది మల్లయ్య, చిట్యాల మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, పట్టణ పార్టీ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య, నల్గొండ జిల్లా గ్రంథాలయం చైర్మన్ రేగట్టే మల్లికార్జున్, ఎంపీపీ సూదీరెడ్డి నరేందర్ రెడ్డి, మెండే సైదులు, వనం వెంకటేశ్వర్లు కౌన్సిలర్లు, గోధుమగడ్డ జలంధర్ రెడ్డి, పందిరి రమేష్, జిట్ట బొందయ్య, బెల్లి సత్తయ్య, సిలివేరు శేఖర్, కో ఆప్షన్ సభ్యులు ఎండీ జమీరుద్దీన్,షైక్ శుకూర్, రుద్రవరం యాదయ్య, గుండే బోయిన సైదులు, కోనేటి ఎల్లయ్య, రంగా, వెంకన్న తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులు



**మనం న్యూస్ నాంపల్లి** నాంపల్లి మండల పరిధిలోని పసునూరు గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు వందమంది నాంపల్లి జడ్పిటిసి ఏలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో క్యాంప్ ఆఫీసులో కాంగ్రెస్ కండువగప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పసునూరు గ్రామానికి చెందిన వారు మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీలో చేరిన నాటి నుండి చాలా ఇబ్బంది పడ్డామని, టిఆర్ఎస్ మాయమాటలకు మోసపోయి ఇప్పుడు తమ సొంతింటికి వచ్చినంత సంతోషంగా ఉందని,మండలంలో ప్రతి కార్యకర్త మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నీ గెలిపించడానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు జినుకల నరేష్, మండల కో ఆప్షన్ సభ్యులు అబ్బాస్, ఎస్ కే జానీ, నరసింహా, చారి పోగుల వెంకటరెడ్డి, రాగిపాని ధనంజ చారి, నాగార్జున చారి, శ్రీరాములు, సందీప్ చారి, ఒడిత గంగూలీ, గండికోట రాజు, గుమ్మడి వెంకటేశ్వర్లు, తదితరులు చేరారు.

## నల్గొండ నియోజకవర్గ నామినేషన్ల దరఖాస్తుల పరిశీలన పూర్తి

### -ముగ్గురి నామినేషన్ల తిరస్కరణ

### -36 మంది నామినేషన్లు సక్రమం

**నలగొండ నవంబర్ 13 (మనం న్యూస్)** జరగబోతున్న సాధారణ ఎన్నికల్లో భాగంగా మూడో తారీకు నుండి పదవ తారీకు వరకు నల్గొండ నియోజకవర్గానికి 39 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. సోమవారం నలగొండ ఆర్డిఓ రిటర్నింగ్ అధికారి రవి ఆధ్వర్యంలో దరఖాస్తుల పరిశీల కార్యక్రమాన్ని నిర్వహించారు. దరఖాస్తుల పరిశీలనలో జన శంఖారావం పార్టీ జనగాం అంజయ్య దరఖాస్తు తో పాటు ఇండిపెండెంట్ అభ్యర్థులు కందిమల్ల నరేందర్ రెడ్డి, గులాం సుభాని దరఖాస్తులను తిరస్కరించారు. 36 మంది అభ్యర్థుల దరఖాస్తులు సక్రమంగా ఉన్నట్లు రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఈనెల 15 వరకు దరఖాస్తుల విత్ డ్రా చేసుకునేందుకు అవకాశం ఉన్నట్లు రిటర్నింగ్ అధికారి తెలిపారు.

## బిజెపి పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరిన సుదగాని హరిశంకర్ గౌడ్




**ఆత్మకూరు(ఎం), నవంబర్ 13 (మనం న్యూస్):** బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సుధగాని హరిశంకర్ గౌడ్ సోమవారం బిజెపి పార్టీకి రాజీనామా చేసి తన రాజీనామా లెటర్ ను బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి పంపించారు. సోమవారం ఆయన బిఆర్ఎస్ పార్టీలో కేటీఆర్ సమక్షంలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పల్లెపాటి సత్యనారాయణ ముదిరాజ్, మేడ బోయిన పరుషరాములు, సింగిరెడ్డి శ్రీనివాసరెడ్డి అనంతుల తిరుమల్, సుధాగాని తిరుమల్, అమృతం శివకుమార్, పల్లె నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గెలుపు కొరకు సత్యనారాయణ వ్రతం



**ఆత్మకూర్(ఎం), నవంబర్ 13 (మనం న్యూస్):** ప్రభుత్వ విప్, ఆలేరు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి వుంచ్చుటగా మూడవసారి అత్యధిక మెజార్టీతో గెలిచి హైట్రిక్ సాధించి మంత్రి పదవి చేపట్టాలని కోరుకుంటూ ఆత్మకూరు ఎం మండలంలోని లింగరాజు పల్లి గ్రామ బిఆర్ఎస్ నాయకులు దుర్గం యాదమల్లు యాదవ్ ఐలమ్మ దంపతులు వెంకటాపురంలో గల శ్రీ మత్స్యాద్రి లక్ష్మి నరసింహా స్వామి సన్నిధిలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొని మరియు శ్రీ మత్స్యాద్రి లక్ష్మి నరసింహా స్వామి కి పూజలు చేసి దర్శించుకోవడం జరిగింది.

## మిర్యాలగూడ అభివృద్ధికి అహర్నిశలు కృషి..!

### -బీఆర్ఎస్ అభ్యర్థి భాస్కరరావు ను గెలిపిద్దాం..!

### -మారుమూల తండా, పల్లెల్లోనూ సీసీ రోడ్లు వేసింద్రు..!

### -గులాబి పార్టీకి మరోసారి విజయం అందించాలి..!

### -బీఆర్ఎస్ యువనేత నల్లమోతు సిద్దార్థ



**మిర్యాలగూడ నవంబర్ 13 (మనం న్యూస్) :** మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధికి బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన నల్లమోతు భాస్కరరావు గడిచిన పదేళ్లుగా అహర్నిశలు కృషి చేశారని ఆ పార్టీ బీఆర్ఎస్ యువ నేత నల్లమోతు సిద్ధార్థ అన్నారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని చర్చి రోడ్డు ఏరియాకి చెందిన సుమారు వంద మందికి పైగా బీఆర్ఎస్ టౌన్ యూత్ వైస్ ప్రెసిడెంట్ ఎర్రమళ్ల దినేష్, కాశీమళ్ల సుధీర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ లో చేరారు. వీరికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సిద్ధార్థ మాట్లాడారు. 2014 ముందు మిర్యాలగూడ ప్రాంతం అభివృద్ధిలో వెనుకబడిందని సీఎం కేసీఆర్ పాలనలో ఎన్నో నిధులను తెచ్చి మారుమూల తండాల నుంచి పల్లెల వరకు సీసీ రోడ్లు, బీటీ రహదారుల నిర్మాణం చేసినట్లు తెలిపారు. సాగు తాగునీటి ప్రాజెక్టులను అందుబాటు లోకి తెచ్చి ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి భాస్కరరావుకు కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. సంక్షేమ, అభివృద్ధి పథకాల కొనసాగింపుకు గులాబీ పార్టీకి మరోసారి మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలు అత్యధిక ఓట్లు విజయం అందించాలని కోరారు.

## భూపాలరెడ్డిని కలిసిన ఎంఐఎం ఎంఎల్సి రహమాతుళ్ళ బేగ్



**నల్గొండ నవంబర్ 13( మనం న్యూస్):** నల్లగొండ బీఆర్ఎస్ పార్టీ శాసనసభ అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయం లో ఎంఐఎం పార్టీకి చెందిన ఎమ్మెల్సీ మీర్జా రహమతుల్లా బేగ్ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా ఎంఐఎం రజియోద్దీన్ఎంఐఎం నాయకులు రఫీద్దీన్ హాజీ, గౌస్ మహమ్మద్ మల్లిక్ సిరాజుద్దీన్ షఫీ ముదిసర్, షరీఫ్ ఖాన్ సమీరుద్దీన్ లుక్మాన్... ప్రతినిధి బృందం.. కలుసుకొని... ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు... ఈ సందర్భంగా కంచర్ల మాట్లాడుతూ నల్లగొండ అభివృద్ధిలో తమతో పాటు భాగస్వాములు కావలసిందిగా నల్లగొండ అభివృద్ధికి సహకరించవలసిందిగా ఈ సందర్భంగా వారిని కోరారు తనకు మద్దతు తెలియజేసినఎంఐఎం పార్టీ అధ్యక్షులకు ముఖ్య నాయకులకు. శాసన మండలి సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆత్మకూరు మండలంలో పోలీసుల కావాతు



**ఆత్మకూర్(ఎం), నవంబర్ 13 (మనం న్యూస్):** సోమవారం ఆత్మకూర్ పీఎస్ పరిధిలో మురిపురాళ్ల రోడ్డు, కొరటికల్ వరకు ఆత్మకూర్ మెయిన్ రోడ్డు వద్ద ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ ఫ్లాగ్ మార్చ్ లో శ్రీ సిహెచ్. మోతీరం సిఐ రామన్నపేట్ మరియు సివిల్, సిఏపిఎఫ్ ఫోర్స్ మరియు ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. మరియు సిఐ రామన్నపేట్ ఆత్మకూర్ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలతో మమేకమయ్యారు. మరియు వారిలో విశ్వాసాన్ని పెంపొందించడానికి ప్రజలతో మరియు మీడియాతో సంభాషించారు.